ఉన్మాదమునకు
డా॥ఆడబ్లియు, సి. రాయి, ఎల్. ఎం. ఎస్. గారి
ఎడ్డ పదము
ఆరాయ ఏళ్లా
ఉన్మాదము, నిద్రలేమి, హస్తప్రియా, అతిస్మారము, వరముల
S.C. ROY & CO.
Manufacturing Chemists
167/3 Cornwallis Street, Calcutta

ఆంధ్రపత్రిక.

శాస్త్రముగా తయారుచేయబడి స్థాపితము
గుణవంతమైనవగు
అయుర్వేద ఔషధములు
దొరకును.
కేటలాగు సంపూర్ణ ఉచితము
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
పెడ్డాపీసు: ఏలూరు.

The Andhra Patrika, Madras. } Regd No. 1118. Vol. 33 MONDAY 6th JANUARY 1947 No. 235 వెల ఒకఅణా { Founder: K.Nageswara Rao.

"నిర్బంధరాష్ట్ర వర్గీకరణకు కాంగ్రెస్ ఏమాత్రం సమ్మతించదు"

ఫీట్ నాంతిరుగుబాటును ఫ్రెంచి సేన ముందుగా అణచివేయవలెనట

ఫ్రెంచి వలసశాఖామంత్రి మౌటెట్ ప్రకటన

పారిస్, జనవరి 4: "సంధి రాయబారుల ద్వారా, ఇండోచైనాలో శాంతి నెలకొల్పడానికి ప్రారంభించే ముందుగా, ఫ్రెంచివారు, ఫీట్ నామిస్ తిరుగుబాటు కార్లను పూర్తిగా అణచివేయడం అవసరం" అని ఫ్రెంచి వలసరాజ్య శాఖా మంత్రి మరియస్ మౌటెట్ నేడు ఒక ఫ్రెంచివార్తా సంస్థ విలేఖరితో అన్నాడు. మౌటెట్ హనోయ్‌నుంచి యిప్పుడు సైగాన్‌ను చేరుకొన్నాడు. ఈయన సాయిగాన్‌లో ఉన్నప్పుడే ఈ ప్రకటన చేశాడు.

"ఈ విషాదసంఘటనకు బాధ్యులైనవారు, సమాధానతతో సంధి రాయబారాలు సాగించి ఇండోచైనాలో శాంతి నెలకొల్పగలమనే మన ఆశల నన్నింటిని నమ్మచేశారు. అందుచేత శాంతి సంప్రదింపులు ప్రారంభించడానికి పూర్వం, సైనిక చర్యలలో మనం ఒక నిర్ణయానికి రావాల్సిన అవసరముంది.

ఫీట్ నామిస్ చేసినంతటి దారుణ కృత్యాలను మరెవ్వరూ చేయలేదు. నేను ఒక 15 రోజులు ముందుగా యిక్కడకు వస్తే పరిస్థితి యింతగా విషమించదని అభిప్రాయపడవచ్చు. కాని యిలా అభిప్రాయపడడం సరియైనదిగాదు. నేను ఎప్పుడు వచ్చినా పరిస్థితి యింతే విషమించే సూచనలు యివివరకే నిర్దుష్టంగా కనపించాయి. ఈ తిరుగుబాటుఅంతా, స్థానిక ప్రకారం జరిగిందనే స్పష్టమౌతోంది. నే నక్కడ యెంత కాలమున్నా ఫలితంలో మార్పేమీ ఉండదు."

ఫీట్ నామిస్ ప్రతినిధులతో తాను సమావేశాలు జరపకోరదని కోబుతూ మౌటెట్ యిలా అన్నాడు.

"ఫీట్ నామిస్ ప్రతినిధులతో నేను సంప్రదింపులకు ఆహ్వానించాలి. ఫీట్ నాం పబ్లిక్ అధ్యక్షుడు, హోబిమిన్హ్ హనోయ్ నన్ను కలుసుకోవాలనే అభిలాషతో ఉన్నాడని ఫీట్ నాం రేడియో ప్రకటించిన వార్తను నేను ఆహ్వానంగా స్వీకరించలేను."

ట్యూనిస్, మొరాక్కోలలో ఫ్రెంచి రెసిడెంటు జనరల్ యిచ్చిన ప్రకటన వచ్చిన సమయంలోనే, ఇండోచైనా పరిస్థితిపై మౌటెట్ పంపిన నివేదిక ఫ్రెంచి ప్రభుత్వానికి అందింది. ఈ రెసిడెంటు జనరల్ ట్యూనిస్ మొరాక్కోలోని పరిస్థితులను ప్రభుత్వంతో చర్చించడానికి వచ్చినట్లు తెలుస్తోంది. డాకర్ నుంచి, యింకొక ఫ్రెంచి ఉన్నతోద్యోగి ప్యారిస్ వస్తున్నాడట ఫీటన్నిటిని బట్టి చూస్తే, ఫ్రెంచి వలసరాజ్యాలలోని పరిస్థితులను బ్లం ప్రభుత్వం సమగ్రంగా సేకరిస్తోందా! అని అభిజ్ఞులు భావిస్తున్నారు.

ఇండోచైనా సమర పరిస్థితి

హనోయ్ దగ్గర ఫీట్ నాం సైన్యాలు కొత్త సంఘర్షణలు ప్రారంభించాయని, ఉత్తర ఇండోచైనాలో నామ్ డిన్ పట్టణం ఆ పరిసరాలలో ఉన్న యితర ప్రదేశాలలో ఫీట్ నాం సైన్యాలు ప్రత్యేకంగా సమీకరించాయని, ఫ్రెంచి సైనికోద్యోగులయ ప్రకటన తెలుపుతోంది. హనోయ్ చుట్టు ప్రక్కల కేంద్రీకరింపబడ్డ ఫీట్ నాం సైన్యాలసంఖ్య దాదాపు 10 వేలుంటుందని ప్రెస్ విమానం అంచనా

(2 వ పేజీ చూడండి)

డిసెంబరు 6 తే ప్రకటనను తిరస్కరించండి

ఏ. ఐ. సి. సి. కి శరత్‌బోసు సలహా

కలకత్తా, జనవరి 4: శరచ్చంద్రబోసు గారు అస్వస్థతగా ఉన్నందుకల కాంగ్రెసు కార్యకర్త సమావేశానికి హాజరు కాలేకపోయినారు. అమాత్య త్రయ పథకంలోని పారా 19 (v) కి బ్రిటిషు ప్రభుత్వం డిసెంబరు 6 తే చెప్పిన వ్యాఖ్యానాన్ని తిరస్కరించవలసిందిగా ఏ. ఐ. సి. సి. కి విజ్ఞాపిస్తూ బోసుగారు రాష్ట్రపతికి ఒక తంతివార్త పంపారు.

"బ్రిటిషు ప్రభుత్వము యొక్క వ్యాఖ్యానాన్ని అంగీకరించినట్లయితే రాజ్యాలన్ పరిమితు హక్కులకూ రాష్ట్రీయ స్వాతంత్ర్యానికీకూడా మనం నీళ్లువదులుకున్నట్లే అవుతుంది. బ్రిటిషు ప్రభుత్వం ఈవిధంగా తోక్యం కల్పించుకోడం ఏమాత్రమూ సమర్థనీయం కాదు. రాజ్యాంగ పరిమితులు, రాష్ట్రాలు దీనిని యెంత మాత్రమూ సహించకూడదు" అని శరత్‌బోసు గారు తమ తంతివార్తలో తెలియజేశారు.

మద్రాసు అసెంబ్లీ కాంగ్రెస్‌పార్టీసమావేశం

మద్యనిషేధం, టెక్స్‌టైల్ విధానాలచర్చ

చెన్నపురి, జనవరి 4: మద్రాసు ప్రభుత్వపు టెక్స్‌టైల్ విధానాన్నీ, మరుచటి సంవత్సరం మద్యనిషేధాన్నీ మరికొన్ని ప్రదేశాలలో ప్రవేశపెట్టే విషయాన్ని చర్చించడానికి, మద్రాసు అసెంబ్లీ కాంగ్రెసు పార్టీ జనవరి 16 వ తేదీని సమావేశమౌతుందని కార్యదర్శి శ్రీ ఆర్. వెంకటరెడ్డిగారు ప్రకటించారు.

• జమీందారీల నిషేధం, జమీందారీ లాండ్ రెవిన్యూబిల్లు, ప్రభుత్వశాఖలకు స్థాయీసంఘాలను నిర్మించడం మొదలైన వానిగూడా పార్టీ చర్చిస్తుంది.

సమావేశం మౌంటు రోడ్డు గవర్నమెంటుహౌస్ డైనింగ్ హాలులో ఉదయం 9 గంటకు జరుగుతుంది పార్టీ కార్యవర్గం జనవరి 17వ తేదీ ఉదయం 9-30 కు ప్రధాని శ్రీ కాశంగారి నివాసభవనంలో సమావేశమౌతుంది.

"పాతవాగ్దానాలను ఫ్రెంచి ప్రభుత్వం నేడు భగ్నపరుస్తున్నది"

ఫ్రెంచిసామ్రాజ్యతత్వం: రాష్ట్రపతి ఖండన

న్యూఢిల్లీ, జనవరి 4: "తమ జాతీయ స్వాతంత్ర్యాన్ని ప్రధానంగా గణించే, ఫ్రెంచివారు, అదే స్వాతంత్ర్యాన్ని అన్యులు ఆకాంక్షించి యేతత్సాధనకై ప్రయత్నిస్తుంటే వారిని అణగదొక్కజాలినవలగా ఉంచాలని ప్రయత్నించడం విచారించ దగ్గ విషయం. ఫీట్ నాం నుంచి వచ్చేవార్తలు చాలా ఆందోళనకరంగా ఉన్నాయి" అని అఖిలభారత జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడు ఆచార్య కృపలాని ఇండోచైనా పరిస్థితిపై ఒక ప్రకటన చేస్తూ అన్నాడు.

ఆయన ప్రకటనలో యిలా ఉంది. "ఫీట్ నాం నుంచి వచ్చేవార్తలు చాలా ఆందోళనకరంగా ఉన్నాయి. ఇటీవలి ఫ్రెంచి ఎన్నికలు విధానపరంగా నడపించే రాజకీయపక్షాలు ఇజయాన్ని పొందినప్పటికీ, ఫ్రెంచి విదేశాంగ విధానంలో అపూర్వమైన మార్పులు సంభవించగలవని సమంజసంగా యెదురైనా భావించి ఉంటారు. కాని యీవాడు మన అభ్యర్థనకి కారణమైన, యీ సామ్రాజ్యతత్వం ఒకవిధాన నశించేదిగా దుర్ధనికవాదమైనా, సామ్యవాదమైనా, కమ్యూనిజమైనా, యేవాదమైనా సరే, దానితో యీ సామ్రాజ్యవాదము యిమిడిపోగలదు.

"నాజీ నిరంకుశ దురాక్రమణకు మొన్నటి ప్రపంచ యుద్ధంలో నిష్ఫలమయినట్లుగా ఫ్రెంచి ప్రజలు బలియైనప్పటికీ, మనం సంపూర్ణ సానుభూతిని, సహృద్భావాన్ని ప్రదర్శించాం. కాని ఫ్రెంచి సామ్రాజ్యతత్వంతో, ఫీట్ నామిస్ జాతీయ పోరాటాన్ని సాగిస్తున్నారు. అందుచేత మన సానుభూతి సుహృద్భావాలు సహజంగా ఫీట్ నామిస్ పట్ల ఉంటాయి. తన అంతరంగిక పరిపాలనా విధానంలో, యెంతి అభ్యుదయ రంగాన ఉన్నా, ఎంతటి విప్లవాత్మకమైనా, పిస్తోలు చూపించి యితర దేశీయుల యోగక్షేమాలను 'కాపాడ్డా'నని యెవరూ విశ్వసించలేరు. చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రపంచంలోని అన్ని దేశాలకు స్వాతంత్ర్యం లభించేంతవరకు, ప్రపంచానికి సుస్థిరమైన శాంతి లభిస్తుందనిగాని లేక క్రమబద్ధంగా ప్రపంచం అభివృద్ధి నందగలదనిగాని మనం ఆశించలేము. జాతీయ సమ్మతమైన ఆసియా ప్రజల స్వాతంత్ర్యేచ్ఛను, బలీయమైన మారణాస్త్రాలు సహాయంతో శక్తివంతమైన పెట్టుబడులు యీనాడు అణచివేస్తే, యిప్పుడుగాకపోయినా, కొంత కాలమైనతరువాతనైనా, గతయుద్ధానికన్నా తీవ్రమైన అగ్నిజ్వాలలో ప్రపంచం పడిపోవలసివస్తుంది. కాబట్టి దీని కంతటికీ బాధ్యత యీనాడు అధికారాన్ని హస్తగతం చేసుకొన్న అగ్రరాజ్యాలు వహించవలసి ఉంటుంది."

"తమ జాతీయ స్వాతంత్ర్యం అమూల్యమని భావించే ఫ్రెంచి ప్రజలు, అలాంటి స్వాతంత్ర్యాన్నే అన్యులు గూడ ఆకాంక్షించి యేతత్సాధనకై కృషిచేస్తూంటే వారిని అణచివేసే తమ క్రింద బానిసలుగా ఉంచాలని ప్రయత్నించడం చాలా శోచనీయం.

ఒకప్పుడు తాము అధోగతిలో పడిన సమయంలో చేసిన వాగ్దానాల నన్నింటిని ప్రాన్సభంగం చేస్తోంది. ఈ రోజున తానసభవిస్తున్న స్వేచ్ఛాస్వాతంత్ర్యం శక్తివల్ల లభించిందిగాదని, నాజీ నియంత హిట్లరు కు వ్యతిరేకంగా పోరాడి విజయాన్ని పొందిన ప్రపంచ అభ్యుదయ శక్తుల కృషి ఫలితమే నన్న సంగతి ప్రాన్స విస్మరించకూడదు.

ఇవాళ హిట్లరు మరణించి నప్పటికి, విదేశరాజ్యాలు గూడా, తన తత్వాన్నే అనుసరించ గలిగేటట్లు చేయాడా అని అనిపిస్తోంది.

ఏ. ఐ. సి. సి. లో ప్రతిపాదనకు కాంగ్రెస్ కార్యవర్గతీర్మానం

"ప్రజాభీష్టానుసారం ఏరాష్ట్రమైనా యధేచ్ఛగా ప్రవర్తించవచ్చు"

డిసెంబరు 6 ప్రకటన ఎడల కాంగ్రెస్ హైకమాండ్ విస్పష్టవైఖరి

న్యూఢిల్లీ, జనవరి 5: "ఆయా రాష్ట్రప్రజల అభిమతానికి విరుద్ధంగా ఏ రాష్ట్రాన్నిగాని నిర్బంధించి వర్గీకరణలో చేర్చడానికి కాంగ్రెస్ ఏమాత్రం సమ్మతించదు. రాష్ట్ర ప్రజాభీష్టానికి విరుద్ధంగా జరగకూడదనే సూత్రాన్ని బ్రిటిష్‌ప్రభుత్వం సైతం ఆమోదించేవున్నది." అని కాంగ్రెస్ కార్యవర్గసభ్యులు తయారుచేసిన తీర్మానంలో స్పష్టపరిచారు ఈ తీర్మానాన్ని ఏ. ఐ. సి. సి. లో చర్చకు ప్రతిపాదిస్తారు.

"వర్గీకరణ విషయంలో ఏదైనా నిర్బంధం జరిగినట్లయితే, ఏ రాష్ట్రమైనా ఏ రాష్ట్ర భాగమైనా ప్రజాభీష్టాన్ని ఆచరణలో పెట్టడానికి తనకు తోచిన చర్యను తీసుకోడానికి హక్కువున్నది." అని కూడా ఇందులో ఉద్ఘాటించారు.

పూర్తిపాఠం

కాంగ్రెస్ కార్యవర్గం తయారుచేసిన తీర్మానం పూర్తిపాఠం ఇది:—

"గత నవంబరు నెలలో మీరట్‌లో కాంగ్రెస్ మహాసభ జరిగిన తర్వాత దేశంలో ఏర్పడిన సంఘటనలను ఏ. ఐ. సి. సి. గమనించింది. డిసెంబర్ 6 వ తేదీన ప్రకటనను, డిసెంబరు 22 వ తేదీన కాంగ్రెస్ కార్యవర్గం తయారుచేసిన ప్రకటనను పరిశీలించింది. ఈ పరిస్థితులలో కాంగ్రెస్ వారికి ఏ ఐ. సి. సి. ఈ కింది సలహా ఇస్తున్నది

"కాంగ్రెస్ కార్యవర్గం డిసెంబరు 22 వ తేదీన చేసిన ప్రకటనను ఏ. ఐ. సి. సి. ఆమోదిస్తున్నది అందులోని అభిప్రాయాలతో ఏకీభవిస్తున్నది. అన్వయం విషయంలో భేదాభిప్రాయం ఏర్పడితే ఫెడరల్ కోర్టుకు దాఖలు చేయడానికి కాంగ్రెస్ సర్వదా సమ్మతిస్తూనేవచ్చింది. బ్రిటిషు ప్రభుత్వం ఇటీవల చేసిన ప్రకటన కారణంగా ఈ సమస్యను ఫెడరల్ కోర్టుఎదట పెట్టడమే నిరుపయోగంగానూ, అహంభావీయంగానూ పరిణమించింది. ఉభయపక్షాలూ ఫెడరల్ కోర్టు తీర్పుకు కట్టుబడివుండడానికి ఒప్పుకునేపక్షంలో మాత్రమే ఈ సమస్యను ఆ కోర్టుకు తీసుకువెళ్లడానికి వీలవుతుంది.

వివిధపక్షాలమధ్య సామ్యమైనంతవరకు చేకూరే ఒడంబడికలను వ్రాతపూర్వకంగా పెట్టుకొని స్వతంత్ర భారత రాజ్యాంగాన్ని భారతదేశ ప్రజలు తయారు చేసేటట్లు కృషి చేయడం ఒకటే మార్గం.

(2వ పేజీ చూడండి)

"సూడాన్ గవర్నర్ జనరల్‌ను వెంటనే తొలగించివేయాలి"

బ్రిటనుకు ఈజిప్టు ప్రభుత్వం తెలిపిన కోరిక

లండన్, జనవరి 4: "సూడాన్ గవర్నరు జనరలుగా ఉన్న సర్. హ్యూ ఒర్టను ఆ పదవినుండి వెంటనే బర్తరఫు చేయటం ద్వారా నే ఆంగ్లో ఈజిప్షియన్ సంధి సంప్రదింపులలో అభివృద్ధికరమైన మార్పు రాగలదని ఈజిప్షియన్ ప్రభుత్వం బ్రిటనుకు తెలియజేసినట్లుగా యిక్కడ విశ్వసనీయంగా తెలుస్తోంది." అని రాయిటర్ రాజకీయ విలేఖరి వ్రాస్తున్నాడు.

ఈజిప్టుతో యే సంబంధం లేకుండా సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని కొందరు సూడానీను కోరే కోర్కెలను యీ గవర్నరు జనరలు బలపరస్తూ వారిని ప్రోత్సహిస్తున్నాడని అనుమానింపబడింది. ఆంగ్లో ఈజిప్షియన్ ద్వంద్వ ప్రభుత్వ ఒడంబడిక ననుసరించి సూడాన్ బ్రిటను ఈజిప్టు ప్రభుత్వాధి కారాలక్రింద 1899 నుంచి పరిపాలింపబడుతోంది. సూడాన్ గవర్నరు జనరల్ అటు బ్రిటిషు ప్రభుత్వానికి యిటు ఈజిప్టు ప్రభుత్వానికి సేవకుడు. అందుచే హాడిల్‌టన్‌ను బర్తరఫు చేయాలని ఈజిప్టు ప్రభుత్వం తీవ్రంగా ఒత్తిడి చేస్తే పరిస్థితి విషమించవచ్చు.

లండన్‌నుంచి తమ రాయబానిని స్వదేశానికి పిలిపించాలని 1936 ఆంగ్లో ఈజిప్షియన్ సంధి నిర్దుష్టపర్చాలని ఈజిప్టు ప్రభుత్వం ఆలోచిస్తోందని హ్యూబర్ట్ హాడిల్‌టన్‌ను బర్తరఫు చేయాలని బ్రిటిషు ప్రభుత్వాన్ని కోరిందని అర్బర్ ఎల్. యం. అనే పత్రిక సంపాదకీయంలో వ్రాసింది.

అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 5: అఖిలభారత కాంగ్రెసు కమిటీ ఈ ఆదివారం 8 గంటలకు కాన్‌స్టిట్యూషనల్ క్లబ్‌లో ఆచార్య కృపలానీ అధ్యక్షతను సమావేశమైంది.

రాష్ట్రపతికి సిక్కులవిజ్ఞాపన

లాహోర్, జనవరి 4: సిక్కులకు ప్రత్యేక రక్షణలు కల్పించడం విషయమై కాంగ్రెసు లోగడ తమకు కిచ్చినటువంటి వాగ్దానములను హామీలను చెల్లించవలసిందిగా కోరుతూ, ప్రతినిధి పంథిక్ బోర్డు కార్యదర్శియైన సర్దార్ బసంత్‌సింగ్ గారు రాష్ట్రపతి ఆచార్య కృపలానికి ఒక తంతివార్త పంపారు.

కాంగ్రెసు సహకార సహాయములు సాధించడానికి పాటుపడవలసిందని విజ్ఞాపిస్తూ బసంత్ సింగ్ గారు తాత్కాలిక ప్రభుత్వ సభ్యులైన సర్దార్ బలదేవ్‌సింగ్ గారికికూడా మరో తంతివార్త పంపారు.

గౌహతి, జనవరి 3: "అంతరమేర్పడిన పరుగుమేమే ఉద్యుక్తులవడానికి వీలుగా, ముందు ముందు కలుగగల పర్యవసానాలన్నింటికీ ఇప్పట్నుంచే సంసిద్ధపడవలసిందే." అస్సాంరాష్ట్రకాంగ్రెసు సభ్యుల కార్యదర్శి ఇరోకల ఒక సర్క్యులర్‌లో డిస్ట్రిక్టు కాంగ్రెసు కమిటీల సభ్యులందరికీ హెచ్చరిక చేశాడు.

"గాఢాంధకారంలోవున్నప్పటికీ నేనేమీ కలవరపడడం లేదు"

"పనిసాగించడమో, లేక తనువు చాలించడమో ఇదే నాసంకల్పం" గాంధిజీ

అహమ్మదాబాదు, జనవరి 5: "నా జీవితములో నే నిదివరకెన్నడును ఇంతటి మహాంధకారము పాలైయుండలేదు. కాని, నా మనస్సు కలవరపడుట లేదనియు, నేను నిరాశ జెందుట లేదనియు మాత్రము సంతోషిస్తున్నాను. ఎట్టి అవస్థ నాకు సంభవించినను అందుకు నేను సంసిద్ధుడనై యున్నాను.

"పని సాగించడమో, తనువు చాలించడమో" తేలవలసిన పరీక్షాసమయమిప్పుడు నాకువచ్చినది. పని సాగించడం అంటే హిందువులు మహమ్మదీయులు ప్రశాంతంగా సౌమ్యంగా కలిసి మెలిసి, కాలక్షేపం చెయ్యాలి. లేదా యీ ప్రయత్నంలో నేను మరణించాలి. ఇది చాలా కఠినమైన కార్యభారము. ఈశ్వర సంకల్పానుసారముగా నెరవేరగలదు."

అని గాంధీమహాత్ముడు రాజకోట నివాసియగు శ్రీ నారాయణ దాసు గాంధీగారికి వ్రాసిన లేఖయొకటి నేడు హరిజనపత్రికలో ఇలా ప్రకటింపబడెను.

నేను నా మామూలు ఆహారమునకు తిరిగి పుచ్చుకొనుచున్నాను. ఆ విషయములో సంకోచమేమీలేదు. నిజంగా ఏ మనిషియైనా ఆత్మజిజ్ఞాసతో ఆలోచనపరుడై జీవితమును గడుపుతూ ఉండేయెడల చిత్తక్షోభయేమును పొందవలసిన అవకాశమే ఉండదు. ఇప్పుడు నే తలపెట్టిన ఉద్యమము నా జీవితములో అత్యంత క్లిష్టమైన, అత్యంత కఠినమైన ఘట్టముగా నున్నది. నేను సంపూర్ణమైన సత్యముతో మేళవించి ఆలాపన చేయగలను.

"ఇది కటికచీకటిరాత్రి. నిజనివాసమునకు బహుదూరములో ఉన్నాను నీవే నన్ను నడిపించు ఈశ్వరా!" అని సంకీర్తనము చేయుచున్నాను.

నా సహచరులందరును యీ పుణ్యకార్యమునందు మనసారా నాతో కలిసి నిమగ్నులై యున్నారు. నాతో కలిసి పని చేయువారిలో నెవడైనను ఎవరైనను, యీ పనిలో నిర్వీర్యులైనచో వారిని యీ పనిని విరమించి పోవచ్చును. వీరిలో ఒక్కరొక్కరు ఒక్కొక్క గ్రామములో పనిచేయుటకు నిర్ణయించుకొన్నారు. ప్రతివానికిని బెంగుళూరునుంచి విమానదళ సేనాధిపతి ఒక్కడికి వస్తాడని తెలియచున్నది.

(2వ పేజీ చూడండి)

సింహాచలంవద్ద రాయల్ ఇండియన్ వైమానికోద్యోగుల నిరాహార దీక్ష

(స్వకీయవిలేఖరి)

విశాఖపట్నం, జనవరి 4: విశాఖపట్నంవద్దనున్న (సింహాచలంవద్ద) రాయలు విమానదళములోని ఉద్యోగులను భారతీయులు 95 మంది గతరాత్రినుండియు నిరాహారదీక్ష ప్రారంభించారు. ఈ అపరాధము పై వారిచేత దండనకవాసు చేయించారు. ఇందుమూలంగా 4 గురు ఉద్యోగులు స్పృహతప్పిపడిపోయినారు. గురువారం వారు ఉపగీత కాలక్షేపము ఏర్పాటుచేశారు. ఈ కాలక్షేపమును విమానదళోద్యోగులు హాజరుకాలేదు. అందుమీదట అంటే విమానదళాధికారి కిన్నీరిన్ని కొంత విశేషభాగం కలిగింది. దానికిఫలితంగా వీరు యీ నిరాహారదీక్ష సాగించారు. ఈ నిరాహారదీక్ష ఇంకా సాగుతుచేయున్నది. వీరు పనిలోనికిపోకుండా పమ్మె చేయడంలేదు. నిరశనదీక్ష మాత్రం ప్రారంభించారు. వీరు తాత్కాలిక ప్రభుత్వవర్గములోని సైనిక శాఖామంత్రియైన బలదేవసింగు గారికిని, బెంగుళూరులోనున్న విమానదళ సేనాధిపతికిని విజ్ఞప్తిచేసికొనుచు తంతివార్తలు పంపిరి. ఈ నెల 9 వ తేదీని బెంగుళూరునుంచి విమానదళ సేనాధిపతి ఒక్కడే వస్తాడని తెలియచున్నది.

పండిట్ నెహ్రూ లక్ష్య ప్రకటన తీర్మానంపై

బరోడా దివాన్ అభిప్రాయం

బరోడా, జనవరి 4: పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ రాజ్యాంగ పరిషత్తులో ప్రతిపాదించిన తీర్మానమందు భారతీయ ప్రజలయొక్క ఆశయాలను లక్ష్యాలను సూచించడం మాత్రమే జరిగింది. ఈ సమితిలో పాల్గొనే అంతర్భాగాలు రిపబ్లిక్ వ్యవస్థను భిన్నమైనటువంటి రాజ్యాంగాన్ని ఏర్పాటుచేయకోరినచో నిషేధించుకోవలసి, బరోడాదివాను అయిన సర్ ప్రభాశంకర్‌లాల్ మిత్రగారు నేడు

బాంబే పూర్‌లో శ్రీగారుంబటి
2.వ పేజీలో

ఒక ఇంటర్వ్యూలో తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. వారు ప్రస్తావించ ఇలా అన్నాడు: "జనుకపడియున్న రాష్ట్రాలలో రిపబ్లిక్ వ్యవస్థ నేర్పాటుచేయడం సంభవంకాదు. సమితిలో పాల్గొనే ప్రతి భాగమూ రిపబ్లిక్ వ్యవస్థను విధిగా ఏర్పరచుకుంటేనక్కడ రిపబ్లిక్ పండిట్ నెహ్రూయే విరోధీకరించాడు. కాబట్టి ఈ వర్గంలో సార్వభౌమాధికారం ప్రజలదా లేక సంస్థానాధీశులదా అన్నవివాద అప్రస్తుతమని నా అభిప్రాయం.

సంస్థానాల సంప్రతింపుల సమూహంలో బరోడాకు ప్రాతినిధ్యం లభించకపోయినట్లయితే, బ్రిటిషు ఇండియా సంప్రదింపుల సంఘంతో బరోడా విడిగా రాయబారాలు జరపుతుందని శ్రీ కేంద్రఉద్ఘాటించాడు

శ్రీప్రకాశంగారు

మదరాసు, జనవరి 5: ఢిల్లీలో యీ నెల 9, 10 తేదీలందు జరిగే అంతర్రాష్ట్రీయ రెవిన్యూ సమావేశానికి హాజరగుటకు ప్రధాని శ్రీ టి. ప్రకాశంగారు జనవరి 8 వ తేదీని విమానంలో వెళ్లారు

బరూచ్ రాజీనామా

వాషింగ్టన్, జనవరి 4: బెర్నార్డ్ ఎం. బరూచ్ పరిపాలన సంఘంనుంచి అమెరికా ప్రతినిధి కార్యార్థి బరూచ్ తన రాజీనామాను ఇచ్చాడు.

న్యూ యేషియాటిక్ ఇన్సురెన్సు కం॥ లి॥
ఆంధ్రభాంచి, బెజవాడ.
చేర్మన్: బి. ఎం. బిర్లాగారు.
ఒరిసా గోదావరిజిల్లాకు మేనేజింగ్ స్పెషల్ ఏజెంటుగా శ్రీ ఎస్. ఎస్. మూర్తి, బి. కాం. గారిని నియమించినట్లు తెలియజేయుటకు సంతోషించుచున్నాము. ఏజన్సీలకు గాని, స్పెషల్ ఏజన్సీలకుగాని దరఖాస్తులు దిగువ అడ్రెసుకు పంపగలవప్పుడు.
ఎస్. ఎస్. మూర్తి, బి. కాం.,
C/o ఉప్పుమాన్యారాప్రగారు, అసిస్టెంటు ఇంజనీర్,
హైవేస్, ఈస్టర్నస్ట్రీట్, రాజమండ్రి

నోటీసు

శ్రీకాకుళం సబ్ కోర్టులో
O. S. No. 34 of 1943.
E. P. No. 134 of 1945.

డిక్రీహోల్డర్లు: శ్రీ ఉన్నవ వెంకటలక్ష్మీ నృసింహారావులింగం పంతులుగారు.

జడ్జిమెంటు డెటర్లు: శ్రీ శ్రీ శ్రీ గజపతి పద్మనాభదేవుగారు.

ఈ నెంబరు డిక్రి ప్రకారము డిక్రి హోల్డర్సుకు జడ్జిమెంటు డెటర్లువల్ల రావలసిన పైకమునకుగాను యీ నెంబరు 1-వ జడ్జిమెంటు డెటరు గారి తాలూకు యు 102-25 ట్లు విస్తీర్ణం కలిగినటువంటిన్నీ సాలీనా సుమారు రు 1810-5-0 లు రాబడి గల తమలాపురము గ్రామము పెట్టు, వర్షాధారం, పోపు, పల్లం, ఖరీదు, నాఖరుదు బంజరుదరోబస్తున్నూ, యు 332-42 ట్లు విస్తీర్ణము కలిగినటువంటిన్నీ సుమారు రు 788-1-7 లు రాబడి గల కామభేదవు గ్రామమున్నూ శ్రీకాకుళం సబ్ కోర్టు యెదుట 27-1-1947 తేదీ పగలు 11 గంటలు లగాయితు వేలముకొబడును. గాన వలయు వారు వచ్చి పదరు వేలములో పాడుకొన వచ్చునని యిందుమూలముగా ప్రచురపరచడమయినది. ఇందు విషయమై యెవరికైనా యెట్టి భోగట్టా కావలసివచ్చినను డిక్రి హోల్డర్సు తరపు వకీలు గారి ఆఫీసుకు వచ్చినయెడల యివ్వబడును.

Chicacole 15-12-46. } P. V. Subbarao, డిక్రీహోల్డర్ల వకీలు.

అమ్మకము

చిత్తూరులో ఆనందవేలన్ రైస్ మిల్లుకు చెంది ప్రశస్తంగా పనిచేస్తీతిలో ఉన్న ఒక బ్లాక్ స్టోన్ ఆయిల్ ఇంజను, పెల్టన్ పి. 40 (కోల్డు స్టార్టింగ్ అండ్ గాస్ స్టార్టింగ్) గ్రౌండ్‌నట్ డికార్టికేటర్, పండి హల్లరు, బియ్యపు హల్లరు, ఇంజను, పంపింగు సెట్టు, పూర్తిగా అన్ని ఆక్సెసరీలతో సహా అమ్మకమున కున్నది. ఎప్పుడైనను తనిఖీ చూచుకొన వచ్చును. ముగింపుకు ఆఖరుతేదీ 25-1-47. ఈక్రిందివారికి వ్రాయగోరెదము.

దళవాయి నారాయణస్వామినాయ్డు,
రిసీవరు, ఆనందవేలన్ రైస్ మిల్లు,
సేమపీరన్ వీధి, చిత్తూరు. (ఎం. ఎస్. ఎం. రైల్వే)

పెప్‌చిల్

నిత్య భోజనమునకు ఉత్తమమైనది. దాని మనోహరమైన సువాసన, కమ్మని రుచి మీకు తృప్తి నిచ్చును. జీర్ణకోశ వ్యాధులు, అరుచి, కైత్యము మొదలైన వాటిని జయించడానికి పెప్‌చిల్ (Pepchil) ఉత్తమ సాధనము.

తాజాగారకు కొరకు నేడే వ్రాయండి.

వివరములకు :- బాక్సు నెం. 49,
c/o ఆంధ్రపత్రిక, మద్రాసు, 1.

16 రోజుల్లో 1 అం॥ మొదలు 4 అం॥ వరకు లత్తుపెఱుగగలవని పూచీయిచ్చుచున్నాము. మీరు నాట్టిగావుంటే. కారణం. మీ దేహములోని 200 వృద్ధిగ్రంథులు పనిచేయకుండుటయే. టాల్సుపైన్ అంటివిక్ నిస్తం, యీ గ్రంథులను ప్రబోధించి 8 దినములలో మీఎత్తును హెచ్చించును. టాల్సు పైన్ బిళ్లలు, ఇంగ్లండులో ఒక సుప్రసిద్ధ లేటరీలో తయారగును. రోజుకు 2 బిళ్లలు వొంచిన 6 దినములు వాడినచో మీ పెరుగుదల మీకే తెలియగలదు. ఈ అద్భుతమైనఔషధము వేసుకు తీరుమంది జీవితసాఫల్యమునకు కారణమైనది.

టాల్సుపైన్ గ్లాండ్ పుష్టి ప్రదిప్యాకెట్టుతోను, పుష్టి క్రమముగాను పంపబడును. చౌకరకపు అనుకరణలు నిరాకరింపుడు. "టాల్సుపైన్" పేరు చూడుడు.

ఒక ప్యాకెట్టు రు 5/8. తపాలు, ప్యాకేజికర్చులు ప్రత్యేకముగా రు 1/-. దినదినము వచ్చే వేలకొలదీ అర్జీలతోపాటు, అనేక యోగ్యతాపత్రములు గూడ మాకు అయాచితముగ వచ్చుచున్నవి.

MADE IN ENGLAND
TALSPINE

Distributors;
The British Trading Company,
Licensed Pharmaceutical Dealers and Manufacturers. Dept. No. AT
20, Candy House. Mere Weather Road,
Opp. Taj. Bombay.

కచేరీ పనివారు!

అలసట పోగొట్టుకొనుడు.

వ్యాపారపు వంచెడుంటే, కఠినతరమైన పనియనిన భరము. కడుర కారీరక, మానసిక శక్తులు, అధిక పరిశ్రమగ వ్యయింప బడుతవి. అదనపు శక్తినిచ్చే ఔషధకౌషధముపై పనివారలాధారపడియుండవలెను. అన్నిటోట్ల వైట్సు లండరట్టి మందు ఏంకోలా అనియే వాటిపేరు.

St. V

తమ ఇండ్లకు రావలసిందని గాంధిజీకి ముస్లిముల ఆహ్వానాలు

చాంద్‌పూర్‌లో మహాత్ముని శాంతిప్రచారం

చాంద్‌పూరు, జనవరి 3: గాంధి మహాత్ముడు నిన్న ప్రార్థనసభకు సా॥ 4-30 కు తన కొత్త నివాసము యెదుట జరిపెను. ప్రార్థనలైన తరువాత మహాత్ముడు 1½ మైళ్లు నడచి తన అనుచరులతో నొకడు సైవర మేర్పరుచుకొని శాంతికై కృషిచేయుచున్న చాంగిర్‌గోన్ గ్రామమును దర్శించెను. ఈ గ్రామమునకు పెర్లుత్రోవలో మహాత్ముడు కొంతమంది ముహమ్మదీయులను కలిసికొని మాట్లాడెను. వారు మహాత్ముని కభివాదనములు గావించిరి. తమ యిండ్లకు రావలసినదని ఆహ్వానించిరి. మహాత్ముడు వారి ఆహ్వానమును అంగీకరించి తన ప్రార్థనకు ఒకరోజు నిర్ణయింపవలసినదిగా కోరెను. గాంధిమహాత్ముని ప్రార్థనానంతరము మహమ్మదీయులు మిలాద్ మరీఫ్‌ను చదువుటట్లుగూడ సంభాషణ సమయమున నిర్ణయింపబడెను. కొంతకాలమైన తరువాత గాంధిమహాత్ముడు చాంగిర్‌గోన్‌లో తన అనుచరులెట్లు పనిచేయుచున్నదీ పరిశీలించెను.

నేటి ఉదయము గాంధిమహాత్ముడు వాహ్యాళి సమయమున మరికొందరు మహమ్మదీయులను కలిసికొనెను. మధ్యాహ్నము ఆయన ఒక పరిసరగ్రామమునకువెళ్లెను. తమలో తలాయను గ్రామమునకుగూడ బోయి తన ప్రార్థనసభను ఆచ్చటజరుపెను. గ్రామమునందలి నాయకులా సహితనయామహమ్మదీయుల అస్పృశ్యతా నివారణ విషయమై చర్చించుటకు ఒక సభగూడ జరిగెను. ఈ సభకు మహాత్ముడు అధ్యక్షత వహించెను. ఆ గ్రామ స్త్రీలు గాంధిమహాత్ముని సభాస్థలమునకు తీసికొని వెళ్లిరి. (అ. ప్రె.)

చాంద్‌పూరు, జనవరి 4: 'ఇచ్చట నివసించు హిందువులకును మహమ్మదీయులకును మధ్య సుహృద్భావము నెలకొల్పుటయే నా వ్యాపకపోద్దేశ్యము. ఒక మతము వారిని బలపరిచి తక్కినవారిపై వారికి విజయము కలుగునట్లుచేయుట నాపర్యటన లోద్దేశ్య మెంతమాత్రమునుకాదు' అని నిన్న సాయంకాలము యిచ్చట ప్రార్థనసభలో నుపన్యసించుచు గాంధీమహాత్ముడు ప్రకటించెను.

తన పంచారము నిన్న ప్రారంభమైనట్లు చెప్పలేమని శ్రీ రాంపూరునుండి చండిపూరుకు తాను బసమార్చుట మాత్రమే జరిగెనని చండిపూరులో తాను మూడు లేదా నాలుగు రోజులుండునని ఈలోపుగా శ్రీ సతీశ్ చంద్రదాస్ గుప్తగారు తన పర్యటనమునకు సిద్ధమైన యేర్పాట్లు చేయునని చెప్పుచు మహాత్ముడిట్లనెను:—

బహుళ్యములచే అహింసావ్రతమును ఆదరింపజేయు నా ప్రయత్నములు సఫలమైన యెడల రెండు మతములవారికి లాభకరము సైతిక వాతావరణ మేర్పడును. హిందువులును మహమ్మదీయులును ఒకరిని జూచి ఒకరు భయపడుట, అనుమానపడుట మానివేసినప్పుడే వారికి నిజమైనహృదయానుబంధ మేర్పడును. హృదయములు ఏకమైనప్పుడు మరియు కలహకారణము లేకూడదు'

తూర్పు బంగాళము బంగారుగడ్డయని, కాని ప్రజలస్థితి అందుకు తగినట్లుగా లేదని, మనదేశములో ధనికులు యీ శోధన వంతులు, పేదలు మరింత పేదలగుట ఘోరము, ఇట్టిఘోరము సైతికముగా యెంతమాత్రము సమర్థనీయము కాదని చెప్పుచు మహాత్ముడిట్లనెను:- ఇట్టిస్థితికి సాంఘిక సంబంధములైన యేర్పాటులే కారణము గాని ఆసుర ప్రకృతిగల వ్యక్తులు కారు. వ్యక్తులు తమసంఘ కట్టుబాట్లకు అతీతులై సమానత్వము, సోదరభావము అనునూతనభావములు ననుసరించి తమసంఘమును పునర్నిర్మాణ పరిచిన, ధనికులు భారతదేశమందేర్పడనున్న ప్రభుత్వములలో పూర్వపద్ధతియందుండిన లోపములులేకుండానుండవలెనని భగవంతుని ప్రార్థించుచున్నాను. నేను చేయుగలసేవ, అంతయుచేయుటకుగాను, ముందుల సహోద్యమముతో గాక, సహజమైన పద్ధతులలో 125 సంవత్సరములు జీవింపగోరుచున్నాను.

నిర్మాణ కార్యక్రమము

ప్రార్థనలకుపూర్వము టిప్పరాను నుండి వచ్చిన కొంతమంది బీదసోదరీజనమునున్ను కలిసికొనియుండిరి. దీక్షగా రాట్నముపై నూలుకడికి తమ స్వాపంపాదనతోడుగా కొంత ద్రవ్యార్జింపరాసినదని నేను వారిని కోరితిని. మహమ్మదీయులును హిందువులును దీక్షగా తమపని సాగించిన యెడల వారు తమగ్రామములకు మాత్రమే గాక యావద్భారతదేశమునకు సేవచేసినవారగుదురు. ఇప్పుడు హిందువులును మహమ్మదీయులును విరోధులుగా నున్నారు. కాని గ్రామజీవితమును పునర్నిర్మించు మహత్తరమైన పనికి ఉభయులు పూనుకొన్నయెడల, గృహపరిశ్రమలద్వారా తమ ఆర్థిక స్థితిని బాగుచేసికొన్నయెడల అందరికి కావలసినపనిలో వారు కలిసి పని చేయువారుగా నుండెదరు. వారిలో ఐకమత్యం హెచ్చును.

సతీశ్‌దాస్ గుప్తాగారిచే పంపబడిన వర్కర్లు యిదివరకే అనేక ఊరిద్రవములకు లోనైరి. మృత్యుభయమును పంపూర్ణముగా తమ హృదయమునుండి పెకలించివేయవలెనని, తమ్ము ప్రతిఘటించువారిని తమకు అనుకూలురనుగా చేయు ప్రయత్నింపవలెనని ఈ వర్కర్లందరికి సలహా నొసంగుచున్నాను. ఈ ప్రయత్నమున కొందరు తమ ప్రాణములను గోల్పోవచ్చును. ఐనప్పటికి వర్కర్లు అచంచలమగు శ్రేమను, ధైర్యమును ప్రదర్శించిన యెడల వారిని పీడించువారి హృదయములు కరుగునని నాకు గట్టి విశ్వాసము కలదు. వర్కర్లును, గ్రామస్థులును తమ జీవితకాలము నందలి ప్రతినిమిషమును సరుపయోగపరుపవలెనని నేను సలహా నొసంగుచున్నాను. హిందువులైనను సరే, మహమ్మదీయులైనను సరే అందరికి సేవ చేయుటకు వారు తమ జీవితములను అర్పణ చేయవలెను. అప్పుడే వారు భగవత్ సేవ చేసినవారగుదురు. నేను మీ యెదుట నుంచిన నిర్మాణకార్యక్రమము అసంఖ్యాకులగు వర్కర్లలో ప్రతివానికి చేతినిండా పనికల్పించును. నిర్మాణకార్యక్రమ నిర్వహణనీతి ప్రాణదాయినియగు సుశక్తివలె గ్రామసీమ లనంతటను వ్యాపించునా!" అని మహాత్ముడు చెప్పెను.

అనుచరుల సేవ

చాంద్‌పూరు, జనవరి 4: అల్లరులు జరిగిన తరువాత చాంద్‌పూరు గ్రామప్రాంత వాసులగు హిందువులలో 100 కి 75 మంది తమ గ్రామములను వదలి కలకత్తా, కొమిల్లా, అగర్తాలా, అసామునున్నగు ప్రదేశములకు వెళ్లియుండిరి దాదాపు ఒక మాసంక్రిందట స్థాపింపబడిన కాందిశీక శిబిరములో దాదాపు రెండులక్షల పురుషులు, స్త్రీలు, పిల్లలు వుండిరి. కాని వీరిలో చాలామంది వెళ్లిపోవుట వల్లను, లేదా తమ గ్రామములకు తిరిగి వెళ్లుటవల్లను యిప్పుడు శిబిరములో దాదాపు 450 మంది యున్నారు. ఈ ప్రాంతములో ఒక మాసమునుండి నేరములు జరిగినట్లు తెలియలేదు. కడచిన పంట కాలములో ఒకరి పైరును మరియొకరు అక్రమముగా కోసినట్లు మాత్రము తెలియవచ్చినది.

శాంతిస్థాపనకై యిచ్చట యేర్పరుపబడిన కేంద్రమును మహాత్ముని అనుచరులలో నొకడగు సురేన్ బోసు నిర్వహించుచున్నాడు. 'చాంద్‌పూరు-చాంగిర్‌గోన్ గ్రామసేవాసంఘమును నెలకొల్పి గాంధి మహాత్ముని ఆదేశముల ననుసరించి దానిని నిర్వహించుచున్నాడు. ఈ సంఘమువారు మహమ్మదీయుల 18 అంశముల నిర్మాణ కార్యక్రమప్రణాళికను అమలుచేయుచున్నారు. అస్పృశ్యతానివారణము, గ్రామపారిశుద్ధ్యమునకు, హిందూ మహమ్మదీయ సఖ్యతకు వీరు కృషిచేయుచున్నారు. నిస్సహాయులగు గ్రామస్థులకు పనియిచ్చి దానికి తగిన జీతమిచ్చుచున్నారు. ఈ సంఘమునకు 15 మందితో కూడిన కార్యనిర్వాహక వర్గము కలదు. ప్రతి సాయంకాలము ఈ సంఘ సభ్యులు లాకచోటలేరి గ్రామ సమస్థితిని చర్చించుచున్నారు.

నిన్న గాంధిమహాత్ముడు యిచ్చటికి వచ్చినతరువాత ఖాదీ పరిస్థానకు చెందిన సతీశ్‌దాస్‌గుప్తా, చారుచంద్ర చౌదరీ, సురేన్ బోసుగారలు మహాత్ముడు సంచారముచేయు మార్గము లెట్లున్నవో చూచిరి.

గాంధిమహాత్ముడు శ్రీరాంపూరునుండి బయలుదేరినప్పుడు గ్రామసీమల దంతట సంచలనము కలిగినట్లు కనిపించెను. తేజోవంతమగు గాంధి మహాత్ముని జీవితము వారికి ఆశ్చర్యమును కలిగించుచున్నది. మహాత్ముడు గ్రామసీమలకు వెళ్లునప్పుడు హిందువులు, మహమ్మదీయులు అబాలగోపాలము తమకుటీరములనుండి బయటికివచ్చి ఆయనను చూచుచున్నారు. 78 ఏండ్ల ముదుసలి దండమూతగానొని చకచకి నడుచుచున్నాడు ఎక్కడనుండి ఆభివాదనము గావించినను మహాత్ముని దరహాసపూర్వకజనులు వారలపై ప్రసరించును. మహాత్ముడు నడకసాగిన గ్రామస్థులతో సరసభాషణములు గావించుచు, ఇచ్చటకే హిందువులును, మహమ్మదీయులును ఆయనను తమ మిత్రునిగా భావింప నారంభించిరి ఉదయము, సాయంత్రముగూడ మహాత్ముడు శాంతినడకను సంచారముచేయు అరకాశము కలదు. పల్లెకచోట్లలోనెల్ల ఆయన గ్రామస్థులచే ముఖ్యముగా మహమ్మదీయులను కలిసికొనగోరును.

అ. ప్రె.

స్త్రీలకు మహాత్ముని హితోపదేశం

చాందుపూరులో గాంధీజీ ఉపన్యాసం

చాందుపూరు (నవఖాళి), జనవరి 3 నవఖాళీ జిల్లాలోని చాందుపూరు గ్రామంలో గాంధిమహాత్ముడు బసచేసియున్న యింటి ఆవరణలో స్త్రీల సమావేశములో గాంధిమహాత్ముడు నేడు ఉపన్యసిస్తూ యిలా అన్నాడు.

స్త్రీలు భగవంతుని నమ్ముకొనియుండాలి. తమ స్వశక్తిని నమ్ముకొనియుండాలి. కాని యితరుల నాశ్రయించుకొని యుండరాదు. మీరు ఎక్కువ ధైర్యమూ, స్వశక్తియందు ఎక్కువ నమ్మకము కలిగియుండాలి. మీరు భీతిచెంది చెదరిపోవుచుండేయెడల దుష్టుల దౌర్జన్యములకు బలియనుదురు. మీరు అస్పృశ్యతను పూర్తిగా తొలగించాలి. మీరుఇంకా అస్పృశ్యులను మీతో చేరనివ్వక విడనాడేయెడల, మీరు ఇంకా ఎక్కువ కష్టాలపాలవుతారు. ప్రతిదినము ఒక హరిజనుణ్ణి మీతో భోజనంచేయుటకు ఆహ్వానించవలెను. అలా మీరుభోజనంపెట్టలేనియెడల, మీరు భోజనముచేసేయుందు, హరిజనుణ్ణి పిలిచి మీరు త్రాగబోయే నీటినిగాని, మీరు తినబోయే అన్నమునుగాని చేతితో తాకవలసినదిగా కోరండి. ఈ విధంగా మీరు చేసేయెడల, మనం కల్పించుకొన్న యీ కృత్రిమ కుల భేదావరోధములు తొలగిపోయి సాహచర్యము సమ్మేళనము వృద్ధిపొందగలదు. ఈ విధంగా మీరు వారియెడల చేసిన అపచారములకు ప్రాయశ్చిత్తము చేసికొనినవేతప్ప ఇంతకంటె ఎక్కువ దురవస్థలు మీకు సంభవించగలవు.

సాయంకాల ప్రార్థనానంతరము గాంధి మహాత్ముడు తమ త్రోలాలో రామకృష్ణాశ్రమమువద్ద ప్రసంగిస్తూ యిలా అన్నాడు.

మీరు వైశ్యులగా కృషి చెయ్యండి. సోమరితనం పోగొట్టుకోండి. గ్రామపునర్నిర్మాణమునకై అంతకంతకు ఎక్కువ శ్రద్ధతో పనిచేయండి. గ్రామస్థులైన మీరు గ్రామాభ్యుదయమునకై పూనుకొన్న యెడల నా గ్రామ సంచారం ఫలించినదని భావిస్తాను. ఎవరినుట్టుపడవారు తమకున్న శక్తి కొంచెమేయని తలంచు చూడవచ్చును. కాని మీరందరు ఏకీభవించినట్లయితే మీకు అసాధ్యమైనదేదీలేదు.

గాంధి మహాత్ముడు నేడుదయమునుండి కాలినడుచుతూ గ్రామంలో సుమారు అరడజను ఇండ్లను వెళ్లెను, వానిలో రెండు యిళ్లు పెద్దయిల్లు తరగతులవారివి (హరిజనులకు చెందినవి) అచటి గృహ యజమానులు గాంధిమహాత్మునకు పూలమాల వేసిరి.

ఫ్రెంచిమంత్రి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

పేస్తున్నారు. ఇండో చైనాలో ఫ్రెంచి వారి సైన్యాలెన్ని ఉన్నాయో యింతవరకు ప్రకటింపబడలేదు. కాని గతకొలయుద్ధం ప్రారంభమైనప్పుడు ఫ్రెంచి సైన్యాల సంఖ్య దాదాపు 65 వేలుంటుందని నమ్మకమైన అంచనాలను బట్టి తెలుస్తోంది. అనేక వేలుగా అదనపు ఫ్రెంచి సైన్యాలు, ఐడిల్‌డే ఫ్రాన్స్ అనే బ్రహ్మాండమైన నౌకలలో ఇండో చైనాకు రానున్నవి.

'ఇండో చైనాలో కిట్‌నామీస్‌తో యుద్ధం సాగింది తీరవలిందే' అని ఫ్రెంచి ప్రభుత్వం నిర్ణయించినంతో, జనరల్ పిలిప్పి డెక్లర్క్ (గత యుద్ధంలో సుప్రసిద్ధ నాయకుడు దళాధిపతి) ప్రధాన స్థానాన్ని ఆక్రమించగలిగాడు.

హనోయ్ లాంగ్‌సన్ రోడ్డు మీద ఉన్న బాక్‌నిన్స్‌కి ఫాంగ్‌లాంగ్ అనే చిన్న పట్టణమునుంచి, సైన్యాలను దాదాపు 200 మంది ప్రజలను ఖాళీచేయించగలిగామని ఫ్రెంచి వర్గాలవారు ప్రకటించారు.

హనోయ్ లాంగ్‌సీన్ రోడ్ డిశంబరు 19 వ తేదీనుంచి ఫ్రెంచిసైన్యాల ఆధీనంలోఉంది. ఫ్రెంచి, సాయుధ, పదాతి దళాలు, రాష్ట్రానికి తూర్పుగాఉన్న సరిహద్దులపై దండయాత్ర ప్రారంభించి ఒక మైలుదూరం పురోగమించాయి. 'పీపర్ క్రమం' ప్రకారం గా యుద్ధం చాలా భయానకంగా సాగుతోంది. ఇవ్వాళ రాత్రంతా ఈ గ్రామం తనులబడుతోంది. నాకు డిస్నీలో పిటోనామ్ సైన్యాలు ఫ్రెంచిసైన్యాలపై దాడిచేసి అక్కడ కేంద్రీకరింపబడ్డ 'ఫ్రెంచి' విమానాలను ధ్వంసంచేశాయి.

హనోయ్‌పై భీకరంగా బాంబులుసాగించారు. ఇతర యుద్ధరంగాలలో గుర్తించదగ్గవి మాత్రమే జరుగుతున్నాయని వార్తలందచున్నాయి.

పరమాణుశక్తి పరిశోధనకై త్వరలో పరిషత్తుస్థాపన ప్రయత్నం

నేషనల్ ఫిజికల్ లెబొరేటరీకి శంకుస్థాపన చేస్తూ పండిట్ నెహ్రూ సూచన

న్యూఢిల్లీ, జనవరి 4: మన దేశంలో ఏటంశక్తి పరిశోధన సాగించడం ఎంత ప్రధానమైన విషయమో స్పష్టీకరిస్తూ పండిట్ నెహ్రూ ఇక్కడికి పదుమైళ్లదూరంలోవున్న న్యూఢిల్లీలో నేషనల్ ఫిజికల్ లెబొరేటరీకి శంకుస్థాపన మహోత్సవం జరుపుతూ ఉపన్యసించాడు. త్వరలోనే మనంకూడా ఇతర దేశాలకూదీటిగా ఏటంశక్తి పరిశోధనకై పెద్ద పరిషత్తు నొకదాన్ని స్థాపించుకొనడంలో ఉద్దేశం ఏటంబాంబులు తయారు చేయడం కాదు. భవిష్యత్ ప్రపంచ వ్యవస్థలో ఏటంశక్తి ఆత్మప్రధానమైన పాత్రను నిర్వహించబోతున్నది. రేడియో యాక్టివ్ పదార్థాలద్వారా రోగచికిత్స చేయడానికి వీలున్నదని ఆప్పుడే కనిపెట్టారు. ఏటంశక్తి పెంపొందజేసుతున్నట్లయితే, పరిశ్రమలను ఎక్కడైనా అభివృద్ధిజేయడానికి విశేషావకాశం వుంటుంది. గృహపరిశ్రమలకు సైతం ఈ శక్తిని ఉపయోగించుకోవచ్చు. చిన్నచిన్న యాంత్రిల్లతో ఈ శక్తిని ఎక్కువ ఫలప్రదంగా వినియోగపరగవచ్చు.

ఇప్పుడు మనం శంకుస్థాపన జరుపుతున్న ఈ నేషనల్ ఫిజికల్ లెబొరేటరీ త్వరలోనే పనిచేయడం ప్రారంభిస్తుంది. తదితర పరిశోధనాలయాలు కూడా ఏర్పడగలవు. యువకులు, యువకులు అనేకమంది వీటిలో పనిచేసి, దేశానికీ, ప్రపంచానికీ కూడా సేవచేయవలసి వుంటుంది.

మనదేశంలో స్థాపించవలసిన విజ్ఞానపరిశోధనాలయాలను గురించి గత కొన్నిమాసాలుగా శ్రద్ధగా ప్రచారిస్తున్నాను. మనం నిర్మించవలసిన నదీ తీరాలలోని లోయల స్కీములను, గ్రావిటేషన్, ఆనకట్టలను గురించి కూడా చూస్తున్నాను. వీటిలో కొన్ని అమెరికాలోని టెన్నెసీ లోయ కంటే కూడా అఖండమైన స్కీములు కాగలవు. భారతదేశ అఖండాభివృద్ధి మనం నేడు పునాదులు వేయవలసివున్నది. ఏ పెద్ద పనిని తలపెట్టినప్పటికీ తగినంత డబ్బులేదనే సాకు తరుచూ వినవస్తుంది. భారతదేశాభివృద్ధి పథకాలయా అయిలు పరనడంలో డబ్బులేదనే సాకు ఎన్నటికీ రాదనే నా నమ్మకం.

విశ్వవిద్యాలయాలలో ఉత్తమశాస్త్ర శిక్షణ పొందిన యువకులు తగిన అవకాశాలు లేక ఏ దేశానికో అప్రధానమైన ప్రభుత్వోద్యోగాలలో చేరిపోవడం సంభవిస్తున్నది. దేశంలోవున్న శక్తి సామర్థ్యాలను, ప్రతిభను ఈ విధంగా నష్టపడడం జరుగుతున్నది. ఉపయోగపడే యువకులకు తగిన శిక్షణ ఇచ్చి, ఉపయోగించుకోడానికి ఎంతైనా పని చేయవలసి వున్నది.

ఏదని చేయ తలపెట్టినా మనదేశంలో సమగ్రమైన వివరాలు దొరకని దుస్థితి ఏర్పడింది. వివిధ శాఖలకు, ఉపశాఖలకు ఏర్పాటుచేసిన 40 కోట్ల మంది భారతీయులకు చెందిన సమస్త వివరాలను సేకరించడం చాలా ముఖ్యం. ఐతే ఈ వివరాలు తయారయేకరకూ చేతులు ముడిచిపెట్టుకొని కూచోడానికి వీల్లేదు. ఏదో ఒక పనిని మొదలుపెట్టి చేయవలసిందే. కాబట్టి ఈ పరిశోధనా కేంద్రాలలో తొలిదొల్త పని ప్రారంభిద్దాము. భవిష్యదభివృద్ధికి పునాదులు వీటిద్వారా వేద్దాము. ఈ బ్రహ్మాండమైన దేశంలో తగినంతగా శక్తి అభివృద్ధి కాలేదు. అభివృద్ధి చేయదలిస్తే దేశంలో అంతర్గతధృతంగా అపారమైనశక్తి సంపదవున్నది. ఖనిజ సంపద విషయంలో మనదేశం ప్రపంచమంతటిలోనూ అగ్రస్థానాన్ని ఆక్రమిస్తుందని నమ్మకంగా చెప్పవచ్చు. ఇంతేగాదు. అపారమైన అంగబలం కూడా వున్నది. ఈ సర్వ బలసంపదను ఏకముగా సమకూడడం ఎలాగన్నదే ప్రశ్న. దీన్ని మరం సాధించినట్లయితే, భారతదేశ స్వరూపమే త్వరితగతిని మారిపోగలదు సామాజికస్థితిగతులే అద్భుతస్థాయికి రాగలదు ఈ అభివృద్ధి కార్యక్రమాలను వివిధ ఆటంకాలను అధిగమించి శీఘ్రంగా సాధించగలమనే నా విశ్వాసం.

మనదేశంలో రానున్న అద్భుతమైన భవిష్యత్ మార్పులను తలుచుకున్నప్పుడల్లా ఇప్పటికంటే భాగా చిన్నవయస్సులో వుండకపోతినే అని నేను కొంతి విచారపడుతుంటాను. భారతదేశం సర్వతోముఖ వికాసాన్నిపొంది మహోజ్వల స్థితి వచ్చేసరికి నేను జీవించియుండకుండా అని కొంచెం విచారం వేస్తుంది. ఐతే ఈ సూత్రప్రాయస్థితిని నిర్మించడంలో పాల్గొనడమే గొప్పవిషయమనే సంతృప్తిలేకపోలేదు"

పండిట్ నెహ్రూ తన ఉపన్యాసాన్ని ఇంగ్లీషులో ముగించి, హిందుస్థానీభాషలో కార్మికులకు, గ్రామీణులను ఉద్దేశించి కొద్దిసేపు ప్రసంగించాడు. 40 కోట్ల మంది భారతీయుల దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి ఈ సంస్థ కృషిచేస్తుందనీ, కార్మికులు సానుభూతితో దీనికి సహాయపడవలెననీ ఉద్బోధించాడు.

పారిశ్రామిక, పరిశోధనా శాఖామంత్రిజాన్ మత్తయిగారు ఈ క్రిందిసూచనలుచేశారు:

"భారతదేశ పారిశ్రామికాభివృద్ధి చరిత్రలో నేడు మనం క్లిష్టదశకు వచ్చాము. గత 30 లేక 40 సంవత్సరాలలో అనేక ప్రముఖ పరిశ్రమలను దేశంలో స్థాపించివున్నాము. ఐతే ఇంకా ఎంతో చేయవలసి వున్నది. మన దేశంలో తయారయే సరుకు మామూలు పేదవారుకూడా కొనడానికి వీలైనంత తక్కువ ధరలకు లభ్యమయేటట్లు చూడాలి. ఏ పథకాన్ని అచరణలో పెట్టదలచినప్పటికీ, డబ్బుకొరత కంటే, తగిన సిబ్బంది దొరకడమే పెద్ద సమస్యగా పరిణమించింది.

ఇప్పుడు ఇక్కడ మనం ప్రారంభిస్తున్న ఈ నేషనల్ లేబొరేటరీ మాదిరిసంస్థలద్వారా సిబ్బంది కొరతను పరిష్కరించుకోవచ్చుననే నా నమ్మకం. మనదేశ భవిష్యద్వార్థిక వ్యవస్థలో గృహపరిశ్రమలకు కూడా ప్రముఖస్థానం వుంటుంది మనం ఉత్పత్తిచేసే ప్రతివస్తువూ శ్రేష్ఠమైనదై వుండాలి. అప్పుడే వాటికి గిరాకీ వుంటుంది."

శాంతిస్వరూప్ భట్నాగర్‌గారు శంకుస్థాపన జరపవలసిందని నెహ్రూను ఆహ్వానిస్తూ "ప్రపంచ రాజ్యశ్రేణిలో భారతదేశం గౌరవప్రదమైన స్థానాన్ని ఆక్రమించవలెనంటే, బలీయమైన పారిశ్రామిక సంపదను పెంపొందజేయవలసిన తప్పదని హెచ్చరిక చేశారు.

ఈ నేషనల్ ఫిజికల్ లేబరేటరికి 40 లక్షల రూపాయలు వ్యయమవుతుందని అంచనావేయడమైనది. ఇలాంటి నేషనల్ లేబొరేటరీలను మొత్తం ఏడింటిని దేశంలో స్థాపించవలెనని సంకల్పం.

గాంధిజీ సంకల్పం

(1 వ పేజీ తరువాయి)

గాలీ తజ్జుద్దీన్ అనే ఒకడు ఇంట ఉన్నాడు. కనూగాంధి కూడా ఒక గ్రామంలో ఏర్పాటుగా ఉన్నాడు. అతని భార్యయైన అభా పని చేయుచున్న గ్రామము వేరు. నేను చాలా దూరంగా ఉన్న ఒక దౌర్భాగ్య గ్రామములో ఉన్నాను. పరపురాణమను ఇచటి భావ తెలియదు. అందువల్ల అతనిని ఏకాకిగా ఒక గ్రామములో ఉంచుటకు సాధ్యంకాలేదు. కనుక అతడు నా వెంటనే ఉన్నాడు. అతడు ఆడంబరం లేకుండా సేవజేస్తాడు. పైపు కొట్టడంలోను సంక్షిప్త లేఖనంలోను మంచి తెలివిగలవాడు. నా వెంటనున్న రెండో సహచరుడొక బెంగాలీ ప్రాథమికుడు. వారిద్దరూ నా పాలిత అవసరాలు కూడా కనిపెట్టి పరిచర్యలు చేస్తూ ఉంటారు. మిగిలిన సహచరులు నాకు 10 మైళ్ళ దూరములో ఉన్నారు.

అవసరమైనప్పుడు వారు వచ్చి నాతో మాట్లాడి వెళ్లగలరు. 1. ప్యారీలాల్, 2. సుశీలానాయరు, 3. సుశీలాబాయి, వీరు వేర్వేరు గ్రామాలలో ఉన్నారు. కనూగాంధి ఖుర్సాసానే ఉన్నాడు. రామధూన్ (రామ నామధ్యానం), చేస్తూనే ఉన్నాడు. అతనికి సక్రమమైన అభ్యాసములు పట్టుపడినవి. భగవంతుడు కూడా అతనికి మంచి దేహారోగ్యము నిచ్చియున్నాడు. అతని భార్యయైన ఆభ ఇప్పటికు తక్కువ బాధాతో కలసి పని చేయుచున్నది. ఆమె 16 మైళ్ల దూరంలో ఉంది. ఆమె విషయములో, బాహాటాలా శ్రద్ధవహించి మాస్తున్నాడు. ఆయనకు ఆమే మంచి సుజలతీ చపాతీలను చేసి పెట్టుచున్నది. ఆమె చేయుచున్న పరిచర్యలకు ఆయన చాలా సంతోషిస్తున్నాడు. ఆమె బెంగాలీ యువతి కావడంచేత, నన్ను విడిచి పోవడానికి చాలా బరితపించింది. కాని ధర్మనిర్వహణార్థం ఆ రీతిగా వెళ్లకతప్పింది కాదు. అందువల్ల ఆమెను నాతో ఉండకుండా మరొకచోటికి పంపవలసి వచ్చింది. ఆమె నాకు చేయుచున్న ఉపకారాలు మూలంగా నేను ఒక విధంగా ఆమె పరిచర్యలకు అలవాటు పడితిని మాత్రము నేను ఒప్పుకొన వలసినదే. కాని కఠోర నియమ నిమగ్నుడ్నై మరొకరిచేత ఉపచారములు చేయించుకొని అభ్యాసమునకున్న పొరు కువరకు. కాబట్టి నేను ఏది చేసినప్పటికీ, కేవలము విశ్వస్త్ర గర్భ నిర్వహణ పరిజ్ఞానముతోనే చేస్తానని మీరు గ్రహించగలరు. ఇందుకు మీరు సంతోషించవలసి యున్నది. ఇప్పటికే చాలా దీర్ఘంగా వ్రాశాను. మీ రందరున్నూ కూడా మీ విశ్వస్త్ర కార్యములలో నిమగ్నులై యుండవలెను.

కాంగ్రెస్ తీర్మానం

(1 వ పేజీ తరువాయి)

పలెనన్నదికి ఏ. ఐ. సి. సి. నిర్ణీతాభిప్రాయం. అన్యులెవరూ ఈ విషయంలో జోక్యం కలిపించుకోవడానికి ఏ మాత్రం వీల్లేదు. ఒక రాష్ట్రాన్నిగాని, ఆ రాష్ట్ర భాగాన్నిగాని క్రమేణా రాష్ట్రం ఏ విధంగానూ నిర్బంధించడానికి కూడా వీల్లేదు. కొన్ని రాష్ట్రాలకు-ముఖ్య

చీట్లపేకాట నాయొక్క ప్రియమైన కాలహరణము

మరియు నేను చీట్లాటాడునపుడు నాచేతికి మలభముగాను మరియుమృదువుగాను వుంటు వలువంటి చీట్లపేరిలు కావలెను అందువలననే నేను ఎల్లప్పుడును యునైటెడ్ చీట్లపేకలను కోరెదను

48 రకములందు ప్యాకు ఒక్కటికి రూ. 0-8-0నుండి రూ. 1-8-0 వరకునుదొరకును మీయొక్క లోకల్ షాపుయందు విచారించుడి

తయారుచేయువారు
యునైటెడ్ ప్లేయింగ్ కార్డు కంపెని
84, పక్కా స్ట్రీట్ బొంబాయి 3.

బాధల నొప్పులనుండి సత్వర విముక్తి

ఆ నొప్పులను వెంటనే తరిమివేయుము. కొన్నిచుక్కలు జామా ఆయిల్ రాచి రుద్దినే యెటువంటి నొప్పి అయినా మాయమగును. ఈ అద్భుత విశ్వాసను ఒకసారి చూడుడు.

జామా ఆయిల్

అమర్‌చంద్ శోభాచంద్

హోల్‌సేల్ కమిస్టులు డ్రగ్గిస్టులు,
95, నైనియప్పనాయకవీధి పి. టి. మదరాసు, 3.

వి. రాధాకృష్ణ అయ్యర్, B.A.B.L. అడ్వకేటు, మదరాసు వ్రాయునది.

"పండిట్ స్వామి ఎస్. శ్రీనివాస్ అయ్యంగారు వారి "మయూరకాయకల్ప" మను దివ్య ఔషధమును, అతిమాత్రవ్యాధికి రిజిస్టర్డు పేటెంటు మందుగా చేసిరి. ఈ మందును గూర్చి అనేక డాక్టర్లవద్దనుండి వ్యాధిగ్రస్థులవద్దనుండి వచ్చిన సర్టిఫికేట్లను నేను చికిత్సపొందునప్పుడు చూచినాను. ఈ మందు దినదినము ప్రఖ్యాతి పొందినది. యిండియాలో అన్నిచోట్లనుండి, బర్మా, సింగపూరునుండి ఆర్డర్లు వచ్చుచున్నవి.

THEY SPEND WISELY FOR THEIR CURE WHO BUY
MAYURA KAYA KALPAM
OF PANDIT SWAMI S. SRINIVASA IYENGAR
FOR DIABETES
BECAUSE THE CURE IS CERTAIN & THE COST CHEAP IN THE LONGRUN
TREATMENT WITHOUT INJECTION
PRICE PER PACKET R. 1-8-0
GUARANTEED CURE
MAYURA KAYA KALPAM
DIABETES
P.O. Box No. 759 SMANDARAMAM, MADRAS
TRY A PACKET AND SEE ITS WONDERFUL EFFECT
CONTAINS 20 DOSES

11-D, పోలీస్‌కమీషనర్ ఆఫీసు రోడ్డు, ఎగ్మూరు, మద్రాసు.

T.125

1

నేనే మీరు ప్రతి దినమును ఉపయోగించు సిగరెట్టు..

T.125. tol.

Tenor CIGARETTES

JAMES BARTON LIMITED, LONDON

"ప్రభుత్వమే ఔషధపరిశ్రమ నడపాలి"

ఎల్. ఐ. ఎం. ఉద్యోగులఎడల ప్రభుత్వకర్తవ్యం

రాష్ట్రమహాసభలో ప్రముఖుల సూచనలు

కాకినాడ, జనవరి 3: దక్షిణ రాష్ట్ర ఎల్. ఐ. ఎం. వైద్యుల 16-వ మహాసభ నిన్నను డాక్టరు వై. సూర్యనారాయణ మూర్తిగారి అధ్యక్షతను ప్రారంభమైంది రాష్ట్రం అన్నిప్రాంతాలనుంచీ 200 మంది ప్రతినిధులు వచ్చారు.

ఆహ్వానసంఘాధ్యక్షులు కె. రామచంద్ర రావుగారు తమ స్వాగతోపన్యాసములో ఎల్. ఐ. ఎమ్. ల హోదా త్వరలో గుర్తింపబడుతుందనీ, ఎ. అండ్ బి. తరగతులవారిని కలపడంకంటే ఘోరమైన అన్యాయము మరొకటి ఉండబోదనీ నాక్రుచ్చారు. కమ్యూనలు ప్రాతిపదికపై సీట్లు రిజర్వుచేయుట ప్రజాస్వామ్య పరిపాలన కాదన్నారు.

డాక్టరు సి. ద్వారకనాథ్‌గారు సభా ప్రారంభోత్సవము జరిపారు. ఆయుర్వేదమునకున్న పూర్వపు లౌన్నత్యము వివరించి ప్రస్తుత ఆధునిక యుగములో అన్ని తరగతుల వైద్యవిధానములు మేళవించి ప్రజారోగ్యాభివృద్ధికి తోడ్పడు వైద్యమును చేయవలెనని హెచ్చరించారు. శుద్ధ ఆయుర్వేదమే కావాలనీ లేక అలోపతే ఉండాలనే టటువంటి వాదనలు మంచివి కావన్నారు. దేశీయ వైద్యంలో పరిశోధన హెచ్చుగా జరగవలసి వున్నదనీ, ప్రస్తుత కాంగ్రెసు మంత్రివర్గము యిందుకు సహాయపడగలదని ఆశించుచున్నామనీ అన్నారు. కె. పి. జి. శ్రీనివాసమూర్తి గారుకూడ దేశీయవైద్య విధానమందలి విశాలభావముల వెల్లడిచేశారు.

డాక్టరు వై. సూర్యనారాయణరావు గారు, అధ్యక్షోపన్యాసములో ఎల్. ఐ. ఎమ్. ల యిబ్బందులు, కాంగ్రెసు మంత్రివర్గ విపరీతవైఖరి వివరించారు. జాతీయ వైద్యవిధానము నొకదానిని పెంపొందించవలెనని ఆరోగ్యశాఖామంత్రి చేసిన ప్రకటన, అందు దేశీయ, అలోపతి విధానముల మేళవించవలెనని దృఢవర్గము, మొదటి ఈస్మాన్ కమిటీ నివేదిక అమలుజరుపుమా! ప్రశంసనీయమన్నారు. ఆ ప్రకటనను ప్రధాని బలపరచుట ప్రశంసనీయమన్నారు. కాని ఎంతవరకు వాటిని ఆచరణకు తెచ్చుచున్నారనే విషయము పరిశీలింపదగినదన్నారు. పెరటిదారిని వారు చెప్పినదానికి విరుద్ధంగా వారే చేస్తున్నట్టు కనిపిస్తుందన్నారు. ఇండియన్ మెడిసిన్ సెంట్రలుబోర్డు బిళ్ళ, సమ్మిళిత వైద్యవిధానమనేది ఏర్పడాలని చెప్పిన ప్రభుత్వ ఉద్దేశమునకు వ్యతిరేకములయిన వైద్యుల చేతుల్లోనికి పోతున్నదన్నారు. అందువల్ల ప్రభుత్వము వారు క్రమేణ తమ ప్రకటిత విధానమును చడలించుకొనే సందులు ఏర్పాటయినట్లు గోచరిస్తున్నదన్నారు.

"అధ్యయిజన ప్రభుత్వము త్రొక్కిపెట్టిన మనకోర్కెల సానుకూలపరచుటకనిదని కాంగ్రెసు ప్రభుత్వమును పదేపదే అడుగుచున్నాము. వారి ఉద్దేశాలేమో కాని యిప్పటికి మనకెట్టి మేలు చేకూరలేదు. ఇదివరకు ప్రభుత్వాల దగ్గరనుంచి అవును కాదు అనే జవాబులేవా వచ్చేవి. కాని యిప్పటిప్రభుత్వం దగ్గరనుంచి సమాధానాలే లేవు. ఇండియన్ మెడిసిన్ అభివృద్ధికి, ఎల్. ఐ. ఎమ్. ల స్థితుల చక్కబరచటానికి తమ సద్భావము వెల్లడిచేసే నిమిత్తము ప్రభుత్వమువారు కనీసపరుయీ మనలైనా నెరవేర్చి ఉండవలసినది — (1) ఎల్. ఐ. ఎమ్. ల జీతాలను ప్రభుత్వసంస్థల వైద్యులతో సమానముగా వృద్ధిచేయటం, (2) ఆర్. ఎమ్. పి. ల పబ్లిసిటీ హెచ్చించడం (3) 1914 మద్రాసు మెడికలు రిజిస్ట్రేషను ఆక్టు ననుసరించి ఎల్. ఐ. ఎమ్. లను రిజిస్టరు చేయడం కాని యిప్పటివరకు ఏమీ పనిజరగలేదు.

ప్రభుత్వ కార్యాలయాన్నుంచి వచ్చే సర్క్యులరులు చూస్తే మంత్రుల ఆశయాలను అస్థవ్యస్థం చేసే టట్లున్నాయి. కుష్ఠు రోగము నరికట్టు ఇనాక్యులేషనులు యల్. ఐ. ఎమ్. ల యిచ్చుటకు వీలులేదని ప్రజను జనరలుగారి ఉత్తరు వొకటి. డబ్బు లేనివారికి, త్రాగినవారికి యల్. ఐ. ఎమ్. ల సర్టిఫికేట్లు చెల్లవని హోలీ కు ఇన్స్పెక్టరు జనరలు ఉత్తరువు మరొకటి; ఎంతలేంటే 1914 ఆక్టు క్రింద యల్. ఐ. ఎమ్. ల రిజిస్టరు కాలేదు. కాబట్టిసర్జను జనరలు మాటే కాంగ్రెసు మంత్రివర్గానికి శాసనమా?

ఇండియన్ మెడిసిన్ డిపార్టుమెంటు ప్రభుత్వంవారు తేలచేసినప్పటికీ - యల్. ఐ. ఎమ్. ల రిజిస్టరు కావడమే అడ్డంకు అయితే కాంగ్రెసు ప్రభుత్వమువారందుపరచిన ఉత్తరువులు జారీచేయలేరా?

"ఇండియన్ మెడిసిన్ కాలేజీలన్నైనా ఉండవలసినదే, కాని అర్హతగల ఉపాధ్యాయులు దొరక నవసరములేదా! పుదరాసులోని సంస్థకే పశువులు దొరకకుండా ఉన్నాయి. కాబట్టి సరియైన ఏర్పాటులు గావించనిదే సంస్థలు ప్రారంభిస్తే అసంఖ్యాకంగా యువకులు తయారయి దేశీయ వైద్యానికి అపఖ్యాతి ఏర్పడి, తుదకా సంస్థలు అనామకం అయిపోతాయి. సైన్సు కిది అపరాధము చేయడమే అగును. అయిదు కాలేజీలు తెరచి ఇండియను మెడిసినులో అనుభవములేని స్పెషలు ఆఫీసరు హయాము క్రింద నడిపించడం చాల ప్రమాదకరమని నా అభిప్రాయము. ప్రభుత్వమువారు ప్రస్తుత దోషాలు తొలగే మార్గములవలంబించాలి. ప్రస్తుత "స్కూలు ఆఫ్ ఇండియన్ మెడిసిన్" అడ్వయిజరు ప్రభుత్వమువారొసంగిన నామధేయమునైనా "గవర్నమెంటు ఇండియన్ మెడికల్ స్కూలు" గా ప్రస్తుత ప్రభుత్వము మార్చలేదు. దానికి తగినసొమ్ము ప్రత్యేకించలేదు, పైగా గ్రామీణ సంస్థల నెలకొల్పి ప్రయోజనమేమి. ఉన్నదానికి సరియైన ఉపాధ్యాయులను, ఒక్కొక్కటి సబ్జక్టు ఒక్కొక్కరు చొప్పేటట్టు ఏర్పాటుచేసి సంస్థను బలపఱచాలి అందులోంచి వచ్చిన విద్యార్థులకు తగిన హోదా, వేతనము స్థిరపఱచాలి. రెండు కోర్సులుపెట్టి ఆస్కాలను కాలేజీచేసి తగినసొమ్ము ఖర్చుచేయాలి.

"ఇండియన్ మెడిసిన్‌లో పోస్టు గ్రాడ్యుఏటు రిఫ్రెషరు కోర్సు పెట్టడాన్ని వదులుకున్నామని ప్రభుత్వమువారొక ప్రకటన చేయడం మంచిది. అంతకంటె ఆనాలోచితమైన కార్యక్రమము మరొకటుండదు." అని సూర్యనారాయణరావుగారు ఉపన్యసించారు.

తర్వాత ఇండియన్ మెడిసిన్ పునర్నిర్మాణానికి వైద్యులలో అనుభవములేని స్పెషలు ఆఫీసరు నియామకమ్ము గురించి అగ్రతీరుడు తీవ్రముగ విమర్శించెను. గ్రామ పునర్నిర్మాణ స్కీము, శ్రీ॥ శ్రీ॥ పానగల రాజాగారు తయారుచేసిన స్కీమును తుదముట్టించే నూతన స్కీము, ఆచరణయోగ్యము కాదన్నారు. పరీక్షప్యాసుకాని వైద్యులు అర్హతపొందేటట్టు చేసి గ్రామాలలో వారి సేవకు గౌరవభృతి చేర్పరచి వారిని ప్రోత్సహించాలన్నారు. కాని వారిని ఆస్పత్రులలో మాత్రము నియమించరాదన్నారు. గవర్నమెంటు ఇండియన్ మెడిసిన్ స్కూలులను అభివృద్ధిపఱచాలని హెచ్చరించిరి.

ఇండియన్ మెడిసిన్ సెంట్రలు బోర్డులోని 25 స్థానాలలో ఎల్. ఐ. ఎమ్. లకు రెండుస్థానాలు మాత్రమే యిచ్చి, వారు 12000 మంది రిజిస్టర్డు ప్రాక్టిషనర్ల వోట్లు సంపాదించాలనడం చాల అసమంజసంగా వుందన్నారు.

భారతదేశంలో వైద్యవిద్య ధనవంతులకే గాని, పేదవారికి అందుబాటులో లేకపోవడం నిరసించారు. తక్కువకాలంలో హెచ్చు నిష్ణాత్వాభ్యాసము జరిగే సూచనలు చేశారు. అంతేగాక అలోపతి కాలేజీలు ఇండియన్ మెడిసిన్‌లో కూడా తరఫీదు యివ్వాలనీ, ఇండియన్ మెడికలు కాలేజీలు అలోపతి మెడిసిన్‌లో కూడ తరిఫీదు నివ్వాలనీ సర్వజ్ఞత్వం ఒకదానివల్లనే వస్తుందని గర్వించకూడదనీ అన్నారు. ఔషధపరిశ్రమ ప్రభుత్వమువారు నడపాలని సూచించారు. ఎల్. ఐ. ఎమ్. లు యితరవైద్యులసహకారము నపేక్షించి పని చెయ్యాలనీ, ఐకమత్యంతో తమహోదాలను పెరపేడానికి కృషిచెయ్యాలనీ సూర్యనారాయణరావుగారు తమ ఉపన్యాసము ముగించారు.

ఈ సందర్భంలో ఏర్పాటు అయిన సైన్సు ప్రదర్శన ప్రారంభోత్సవం కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి నాయుడుగారు జరిపారు. దేశం అన్ని ప్రాంతాల నుంచీ చాలా ఫార్మశీలవారు వచ్చి తమ సరుకులు ప్రదర్శించారు. (స్వ. వి)

హరిజనసమస్య ముఖ్యంగా ఆర్థికానికీ, విద్యకూ చెందినదే

బెజవాడ గుంటూరు నగరాలలో జగ్‌జీవన్‌రామ్‌గారి ఉపన్యాసాలు

బెజవాడ, జనవరి 3: ఇంగ్లాండులోని అభివృద్ధి నిరోధకవర్గాలవారు భారతదేశంలో తమ ఉనికిని పాగిడించుకోవడానికి, ఈ దేశములోని వివిధవర్గాల విభేదాలమీదా అనైక్యతమీదా ఆశలుపెట్టుకొంటున్నారనీ, ఇట్లు చేయడంలో వీరుచాలా దుర్భుద్ధులు లోనవుతున్నారనీ, హిందూ ముస్లిం విభేదాలనుగురించి గానీ, సవర్ణ అవర్ణ హిందూవిభేదాలనుగురించి గానీ బ్రిటిషువారు చెప్పేవి నిరాధారాలనీ, ఒకవేళ అటువంటి వేమైనా కొలది గా వుంటే అవి బ్రిటిషువారివల్ల వచ్చినవేకాని వస్తుతః వున్నవి కావనీ, బ్రిటిషువారు ఈదేశం విడిచిన సమయములో ఆవిభేదాలు అంతరిస్తాయనీ భారత ప్రభుత్వ కార్మిక శాఖ మంత్రి జగ్‌జీవన్‌రామ్‌గారు నేడిక్కడ ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ యాజమాన్యాన జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ అన్నారు. సభకు శ్రీ ఎన్. జి. రంగాగారు అధ్యక్షత వహించారు.

హరిజన సమస్య ముఖ్యంగా ఆర్థికానికీ విద్యకూ సంబంధించినదే కాని మతానికి సంబంధించినదికాదని జగజీవన్‌రామ్‌గారన్నారు. ఇంతవరకు హరిజనులు అధోగతిలో వుండి, పీడనకులోనవుతున్నారంటే అజ్ఞానమే కారణమనీ వారిలో వైశిష్ట్యం కలగాలంటే ఆర్థికస్థితి బాగుపడాలనీ దేశం స్వతంత్రమయితేగాని అది సాధ్యంకాదనీ అందుకుఅందరూ అవసరమైతే మరొక పోరాటానికి సంసిద్ధులం కావాలనీ ఆయన అన్నారు.

కార్మికుల సమ్మెల విషయమై మాట్లాడుతూ మిగతా అన్ని ఉపాయాలూ ప్రయత్నించి వాటివల్ల ఫలితం లేకపోతేనే కార్మికులు సమ్మెకు పూనుకోవాలనీ చీటికీ మాటికీ సమ్మెచేస్తే అది కార్మికులకే నష్టమనీ ఆయన అన్నారు.

భారతదేశం తన ఆశయాలకి అతి చేరువలో వున్నదనీ, బ్రిటిషువారు ఇక నేమీ ఆటంకాలూ, ఆలస్యాలూ కలుగకుండా అధికారం అప్పగిస్తారని తాను ఆశిస్తున్నానని ఆశు వన్నారు.

జగజీవన్‌రామ్‌గారు ఈ ఉదయం మెయిలులో చెన్నపట్నంనుంచి వచ్చారు. మంత్రి కూర్మయ్యగారూ, సెంగలేటిరామకృష్ణగారు వారిపింటవచ్చారు. ఇక్కణ్ణించి ముందు గుంటూరు, తర్వాత వుయ్యూరువెళ్లి పౌరగ్రామిక పాఠశాలలూ, సంస్థలూ చూచారు.

గుంటూరులో షె. జా. ఫెడరేషన్‌వారి స్వాగతం

గుంటూరు, జనవరి 3: జగ్‌జీవన్‌రామ్‌గారు మంత్రికూర్మయ్య ప్రభృతులతో ఈ ఉదయం 10 గంటలకు ఇక్కడికి వచ్చారు. ప్రజలు వారూవీరూ అన్నభేదంలేకుండా తండోపతండాలుగా చేరి వారికి బ్రహ్మాండమైన స్వాగతమిచ్చారు. రావడంతోడనే వారు సివిల్ మిలిటరీ సెంటరుచూసి, హరిజనబాలికా వసతిగృహానికివెళ్లారు. అక్కడి శ్రీమతి సునందనమ్మగారు తేనీటివిందు చేశారు. జిల్లాలెక్టరు, అధికారులూ, అందరూ విందులోపాల్గొన్నారు. అనంతరం జగ్‌జీవన్‌రాంగారిని రమ్యంగా అలంకరించిన రథంలో ఊరేగిస్తూ బహిరంగసభ జరిగేప్రదేశానికి తీసుకుపోయారు.

జగ్‌జీవన్‌రాంగారిని పరిచయం చేస్తూ మంత్రి కూర్మయ్యగారు ఇట్లా అన్నారు:

వీరి దక్షిణాది పంచారం సనాతనులలో అద్భుత ఉత్సాహం కలిగించింది. సమ్యాద్భావసూచకంగా తమిళనాడులు ఎన్నో దేవాలయాలలో హరిజనులకు ప్రవేశమిచ్చారు. ఆంధ్రదేశం వెనకబడివుండడం శోచనీయం. తర్వాత పరమేశ్వరన్ పిళ్లెగారు జగ్‌జీవన్‌రామ్‌గారు దేశానికీ, హరిజనులకూ చేసిన సేవను ప్రశంసించారు.

జగ్‌జీవన్‌రామ్‌గారు ఉపన్యసిస్తూ, తమకీనాడు జరిగిన ఈమహాగౌరవం మహాత్మాగాంధీకీ, కాంగ్రెసుకీ జరిగినట్లు భావిస్తామన్నారు. దేశస్వాతంత్ర్యం కోసం తమ సర్వస్వం త్యాగంచేయడానికి సంసిద్ధులమన్నారు. గాంధీజీరక పాతరహిత విప్లవసృష్టికారుడనీ, ఈనాడు భారతదేశం స్వాతంత్ర్యార్జనోదయ రేఖలను చూస్తున్నదనీ, త్వరలోనే స్వాతంత్ర్య జాతోదయ మవుతుందని అన్నారు. బ్రిటిషువారు ఒప్పుకొన్నా ఒప్పుకోకపోయినా అది అగుదన్నారు. తర్వాత హిందూముస్లిం సవర్ణ అవర్ణ హిందూవిభేదాలనుగురించి మాట్లాడుతూ బ్రిటిషువారు ఈ దేశం విడిచిన మరుక్షణం ఇవన్నీ అంతరిస్తాయనీ, భారతీయులంతా స్వాతంత్ర్యం కావాలన్న విషయంలో ఏకాభిప్రాయులే ననీ అన్నారు. హరిజనులు మతంమార్చుకోవడంఅన్నది ప్రయోజనంలేని జర్గంలేనిపని అన్నారు. మహాత్మాగాంధీకృషివల్ల ఎంతో మార్పుజరిగిందనీ, ఈ నాడు సనాతనులలో చాలామంది హరిజనులను ఆదరించి, సమదృష్టిలో దేవాలయాలు మొదలైనచోట్లకు రానిస్తున్నారనీ, జ్ఞానవికాసాలతో, ఆర్థికాభివృద్ధితో ఇప్పటిస్థితి పూర్తిగామారిపోతుందనీ అన్నారు.

మెడ్రాసులో జాతులపెడ రేషన్‌వారు కూడా స్వాగతపత్రం సమర్పించారు.

స్వీడన్ "హార్ మన్" శాక్‌రైజ్ '550'

గ్యారంటీ కలదు 1 బా॥ పెట్టెల ఖరీదు పా॥ రూ 48/- కు తీసుకొంటు ఫార్వర్డింగ్ చార్జీలు ప్రత్యేకం 25% అడ్వాన్సుతో పెట్టెమీద పేర్లు వ్రాయబడును.

International Agencies,
10, Perumal Teppakulam St.,
MADURA.

పూలవనము
"GARDENING"

12 ప్యాకెట్లు పూలనిత్తనాలు	రు 8-0-0
12 ప్యాకెట్లు ఇంగ్లీషు కాయకూరలు	3-0-0
16 ప్యాకెట్లు స్వదేశీ కాయకూరలు	2-0-0
12 రకాలు రోజా అంట్లు	రు 6-0-0
12 రకాలు గ్రోటన్ అంట్లు	రు 6-0-0
12 పండ్ల అంటులు	రు 12-0-0
12 రకాలు పుష్పముల అంట్లు	రు 6-0-0

యం. దేవప్పా అండ్ సన్,
ఫ్లవరిస్టు, బెంగుళూరు సిటి.

కుష్ఠు బొల్లి

ముఖరోగాదులకు మావద్ద గ్యారంటీ చికిత్సపొందుడు. వివరములకు: యన్. సుబ్బారెడ్డి అండ్ కో., గోపాలపురం. తూర్పుగోదావరి (Via) తణుకు. M. S. M

ఆరోగ్యసుధ
సమస్త మేహ సెగసవాయి వ్యాధులకు
తులము 1కి॥ రు 6-0-0 లు

స్త్రీసుధ
స్త్రీలయొక్క సమస్తవ్యాధులకు
తులము 1కి॥ రు 4-0-0 లు

బాలసుధ
పెద్దలయొక్క సమస్తవ్యాధులకు
50 మాత్రలు రు 1-0-0

డాక్టర్, శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రి & సన్సు.
రాజమండ్రి (M.S.M.R.Y.)

మంచి క్షౌరము
జిలెట్ మీద ఆధారపడి యుండును.



ఎందుపల్ల ననగా
జిలెట్‌వారు తమబ్లేడులకిచ్చునవి

- పదునైన అంచులు జిలెట్ బ్లేడులు మీరు కొనదగిన మిక్కిలి పదునుగల బ్లేడులు. శుభ్రముగా హాయిగా క్షౌరముచేయును.
- కఠిన పరీక్ష ప్రతి బ్లేడు ఒకేమాదిరి నాణ్యముగా వుండుటకు, నిర్దుష్టముగా క్షౌరము చేయుటకు, జిలెట్‌వారు తయారుచేయునప్పుడు ప్రతి దశలోను బ్లేడులను అతికఠినముగా పరీక్షించెదరు.
- అదనపు రక్షణ ప్రతి జిలెట్ బ్లేడు త్రప్పపట్టకుండ కాపాడబడింది. దానిమీద కొగిళము చట్టుండి యుండును. అందువల్ల పదునైన అంచులు మీకు చేతివరకు చెడకుండాను, చేతితో స్పృశింపబడకుండాను వుండును.

నేడే ఒక ప్యాకెట్ బ్లూజిలెట్ బ్లేడులను కొనుడు.

No. 10



పూర్వం ఇప్పుడు ముమ్మందు

విద్యమానసిద్ధిలం ప్రయోగం గా ప్రతికూలదనివాడు మిగిల్చినడబ్బు ఖర్చుపెట్టకుండా దాచిపెట్టడం అతనికి నేర్పిట్లయితే పైపంథుల సాధ్యమేయగును. ఇప్పటి హెచ్చుధరలు రాబోయే ధరలయాంద్యములకు పట్టణవాసస్థులకంటె అతనికే ఎక్కువదెబ్బకలుగుతుంది.

తన యిరుగుపొరుగున ఉన్న నిరక్షరాస్యుడు కొంతడబ్బు మిగిల్చేటట్లు చూడటం ప్రతి విద్యావికుని ధర్మమై యున్నది.

ఇక్కడ దగ్గరనుండి కూడ మిగిల్చే గ్రామీణులకే కొద్ది మొత్తము కూడ పెట్టుబడానము తగిలేయున్నది. కావలసిన వివరములు యాగస్తు సమీపమునగల పోస్టాఫీసులో తెలిసికొనవచ్చును.

కొద్ది మొత్తము కూడ పెట్టుబడానము

1. ధరలను తగ్గులో వుండటానికి
2. ద్రవ్యోల్బణం అరికట్టడానికి.
3. ఆవదసమయంలో అక్కరకు అందించటానికి మీకుతోడ్పడును.

ధనసంచయం భద్రతను బలమును ఒనగూర్చును

నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లు కొనండి

తపాలాఫీసులలో గాని గవర్నమెంటువారిచే నియమించబడిన అధికారి నియుక్తులగు ఏజంట్లద్దగా, సేవింగ్సు బ్యాంకులలో గాని, పోస్టు సంపాదింపవచ్చును.

P. N. S. O. Madras. N. S 25.

డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి గారు
రాజమండ్రి (M.S.M.R.Y)
సుమారు 250 రకముల శాస్త్రీయౌషధములును
మా అనుభూతమందులను మా గ్రంథములును మావద్దను
మా ఏజంట్లు అందరివద్దను ఎల్లప్పుడు సిద్ధముగనుండును
N.B:- మాకు ఆంధ్రదేశమందు సుమారు 100 ఏజన్సీలు కలవు.

ఆరోగ్యాభివృద్ధియే దేశాభివృద్ధి

ప్రతి వానికి చేయవలసిన పని యున్నది

నూతన ప్రణాళికలతో ముఖ్య తీర్మానములతో, నవ్య భారతము—ప్రతివ్యక్తికి ఒక ముఖ్యమైన పనిగలిగిన, త్వరిత పోకడగల నవ్య భారతము—క్రమేణ కలుపుచున్నది.

మీ పాలిటి పనిని మీరు చేయుచున్నారా? లేక మీ పాత్రను మీరు సంపూర్ణముగా నిర్వహించుటకు శక్తి లేనివారై అలసి, నీరసించియున్నారా?

పుష్టినిచ్చు పదార్థములు తక్కువగాయున్న ఆహారములవలన అలసట, నీరసము కలుగునని డాక్టర్లు చెప్పుదురు. అందువల్ల ఆహారము అంతగా దొరుకుట లేదని కాక, అదిసరియైనది కాదు అనివారి అభిప్రాయము. సామాన్యపు ఆహారములో శక్తినిచ్చు పదార్థములు బహుతక్కువగాయుండునని మీకు తెలియును. అందువల్ల మీరు త్వరగా అలయుట, నిస్సారులగుట, కార్యకారులు కాకుండుట సంభవించుచున్నది.

ఇట్టిపరిస్థితిని హార్లిక్సు తీసివేయగలదు. అది అన్ని విధముల సరితూగు పుష్టికర ఆహారము. విజృంభితనిండు జీవనమునకు కావలసిన తరగని శక్తినిచ్చును. నేడే హార్లిక్సును సేవించుడు.

హార్లిక్సును సేవించి

మీ పటుత్వమును పునరుద్ధరించుడు



వీరసించి, అలసలేంది, శక్తిలోపించి యున్నప్పుడు మీ పాలును మీరు నిర్వహింపలేరు





Copyright: Horlicks Ltd.

Edited, Printed& Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No' 7, Thambu Chetty Street, G. T., Madras.

మన దేశ ఆర్థిక వ్యవస్థలో సహకారోద్యమ ప్రాధాన్యం

మద్రాసురాష్ట్ర 26వ సహకారమహాసభప్రారంభం

ఉత్పత్తి వినియోగదార్ల సంఘాల స్థాపనతో నూత్నాధ్యాయం ఏర్పడుతున్నదని గిరిగారి ఉపన్యాసం

చెన్నపురి, జనవరి 4: మద్రాసు రాష్ట్రంలో ప్రభుత్వం తలపెట్టిన సహకారోద్యమ కార్యక్రమాలను గురించి కార్మిక శాఖామంత్రి శ్రీ వి. వి. గిరిగారు నేడు 26 వ మద్రాసు రాష్ట్రీయ సహకార సమావేశానికి ప్రారంభోపన్యాసం జరుపుతూ వివరించి చెప్పారు. ఉత్పత్తికారులు కొనుగోలుదార్ల సహకార సంఘాలను ఏర్పరిచి ప్రభుత్వం రాష్ట్రసహకారోద్యమంలో నూతనాధ్యాయాన్ని ప్రారంభించిందని శ్రీ గిరిగారు అన్నారు.

రాష్ట్రీయ సహకార సమావేశం పచ్చయ్యప్ప కళాశాలలో శ్రీ బిక్కిన వెంకటరత్నం (యం. యల్. ఏ) గారి అధ్యక్షతక్రింద జరిగింది. అధ్యక్షులుగా ఎన్నుకోబడిన శ్రీ టి. ఏ. రామలింగం చెట్టియార్ జబ్బుగా ఉన్నందువల్ల, ఆహ్వాన సంఘాధ్యక్షులైన శ్రీ వెంకటరత్నంగారే అధ్యక్షత వహించారు.

సమావేశ సందర్భంలో సహకార సంఘాలు ఉత్పత్తిచేసిన వస్తువుల ప్రదర్శనాన్ని వ్యాపారసాయిక శాఖా మంత్రి శ్రీ పి. యస్. కుమారస్వామిరాజా గారు తెరిచారు. సమావేశానికి రాష్ట్రంలో వివిధప్రదేశాలనుండి సుమారు 500 మంది ప్రతినిధులు వచ్చారు.

సహకారసంఘ ప్రతినిధులను ఆహ్వానిస్తూ శ్రీ వెంకటరత్నంగారు సహకారోద్యమానికి శ్రీ గిరిగారు చేస్తున్న సేవను ప్రశంసించారు. ప్రభుత్వం ఉద్యమానికిస్తున్న చేయూతకు హర్షిస్తూ, కొత్త సంఘాలను స్థాపించే విషయంలో పాతసంఘాలతోడ్పాటును తీసుకోవడం ప్రభుత్వకర్తవ్యమని అన్నారు.

శ్రీ గిరిగారు సమావేశాన్ని ప్రారంభిస్తూ, సహకారోద్యమాన్ని పల్లెలకు కూడా వ్యాపింపచేసినప్పుడే మన దేశంలోని వివిధ సమస్యలుకరిష్కారం కాగలవన్నారు. సహకారోద్యమం ధనికవాదానికీ సామ్యవాదానికీ మధ్యమెట్టు. గ్రామ సౌభాగ్యానికీ అభ్యుదయానికీ సహకారోద్యమం అతి ముఖ్యమైనదిగా ప్రభుత్వం గుర్తించింది.

ఆహార ధాన్యసేకరణ, పంపకాలు, రేషనింగులకు సహకార సంఘాలుచేసిన సేవను శ్రీ గిరిగారు ప్రశంసించారు. సహకారసంఘాల ఆహార సేకరణపంపకాల కార్యక్రమాలలో ప్రభుత్వోద్యోగులజోక్యాన్ని ప్రభుత్వంసహించదు. సహకారోద్యమాన్ని ప్రభుత్వం పూర్తిగా వినియోగపరచ దలచుచున్నది.

డెల్టా జిల్లాలలో ప్రవేశపెట్టబడిన ఉత్పత్తిదారులు కొనుగోలుదారు సహకార సంఘాలను గురించి శ్రీ గిరిగారు వివరీకరించి ఇంతవరకూ ఉత్పత్తిదారులు, కొనుగోలుదార్ల అవసరాలు వేరువేరనే సూత్రంపైన సహకారోద్యమం ఆధారపడివుంది. ఇప్పుడు ఉభయపక్షాలను చేర్చి ఉద్యమాన్ని సంస్కరించడానికే ప్రభుత్వం యత్నిస్తున్నది. అయితే పాత సహకార సంఘాలకు ఈ కొత్తసంఘాలకు మధ్య సామరస్యం కుదరాలి. ఈ కొత్త సంఘాలు ఒక్క ధాన్యమేకాక ఇతర వస్తువులనుకూడా తమ కార్యక్రమంలో చేర్చుకోవాలని ప్రభుత్వం ఆశిస్తుంది. ప్రస్తుత సమావేశం ఈవిషయాన్ని నిష్పాక్షికంగా విచారించగలదని శ్రీ గిరిగారు ఆశిస్తున్నారు.

మద్రాసు రాష్ట్రంలో వ్యవసాయం తరువాత చేనేతపరిశ్రమ ముఖ్యమైనది. పదిలక్షలమందిపైగా ప్రజలు దీనిపై ఆధారపడుతున్నారు నూలు వస్త్రాల పంపకం, ధరలస్థిరీకరణలలో ప్రభుత్వానికి చేనేత సహకార సంఘాలు తోడ్పడాలి. చేనేత పరిశ్రమ భవిష్యత్తు అంతా సహకారోద్యమంపైన ఆధారపడివున్నది.

మద్రాసు రాష్ట్రాలలో పాలసప్లయి సహకార సంఘాలను బలపరిచి, వ్యాప్తి చెయ్యడానికి ప్రభుత్వం ఒక ప్రణాళికను తయారుచేస్తున్నది.

కృషికులు సాగుచేసే ఋతువులలో తప్ప మిగతాకాలం అంతా వ్యర్థపుచ్చకుండా వుండడానికి ప్రభుత్వం కుటీరపరిశ్రమలను వ్యాపింపచెయ్యాలనే ఉద్దేశంతో ఒక పంచవర్ష ప్రణాళికను ఏర్పాటు చెయ్యనున్నది. వీరికి సహకారోద్యమంతో వ్యాప్తిచేస్తారు.

గ్రామ సౌభాగ్యాభివృద్ధికై ప్రభుత్వం కొన్ని ఫిర్కాలలో ఒక ప్రణాళికను ప్రవేశపెట్టింది. గ్రామాలలో కుటీర పరిశ్రమలను పెంపొందించి వానిని స్వయం సంపూర్ణం చెయ్యాలని ప్రభుత్వ యత్నం. ఈ విషయమై సహకారసమావేశం యోచించి ప్రభుత్వానికి తగిన సలహాలు నివ్వగలదని శ్రీ గిరిగారు కోరారు.

పంటల అమ్మకాన్ని సహకార సూత్రాలపై నిర్వహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఒక పంచవర్ష ప్రణాళికను ఏర్పాటుచేస్తున్నది. పంటలను నిలవచెయ్యడం మొదలైన ఏర్పాట్లన్నీ ఈ ప్రణాళికలో చెయ్యబడతాయి. ఈవాణిజ్య సహకార సంఘాలు ప్రభుత్వానికి ఏజంట్లుగా పనిచేస్తాయి. ఈ సంఘాలే పంటలను కొనడం నిలవచెయ్యడం అమ్మడం అన్నీ చేస్తాయి.

ధరల స్థిరీకరణ అనేది ప్రభుత్వ కార్యక్రమాలన్నిటిలో చాలా ప్రాముఖ్యం వహిస్తున్నది. అందువల్ల సహకార సమావేశంధరలవిషయమై చర్చించి ప్రభుత్వానికి తమ అభిప్రాయాలు తెలియపరచడం ఉచితం.

దేశం ఆర్థిక పరిస్థితిలో కలుగుతున్న పెద్ద పెద్ద మార్పులలో సహకారోద్యమం ప్రాధాన్యం అత్యధికంగా వుంటుంది. కాబట్టి సహకారోద్యమంలో సమగ్ర సామరస్యం కావాలి.

ప్రదర్శనాన్ని తెరుస్తూ వ్యాపారసాయిక శాఖామంత్రి శ్రీ కుమారస్వామిరాజా గారు సహకారోద్యమానికి మంచి భవిష్యత్తు కలదన్నారు. వ్యవసాయంపైన ఆధారపడేవారు తీరికకాలంలో ఇతర ఉపాధిసాధనాలు చేకూర్చగాని గ్రామాలు సంపదతో తులతూగవు. కుటీర పరిశ్రమాభివృద్ధియే పల్లెల సంపద నభివృద్ధి చెయ్యగలవు. అట్టి పరిశ్రమాభివృద్ధిని సహకారోద్యమమే సాధించగలదు.

పచ్చయ్యప్పకళాశాల ప్రిన్సిపల్, సహకార సమావేశ కార్యకర్తల సభ్యులు అయిన డా॥ బి. వి. జగన్నాథస్వామినాయుడు గారు మంత్రుల నభినందించారు.

స్వల్పాహారం పిదప సభ్యులు తిరిగి సమావేశమై తీర్మానాలను చర్చించారు.

జాతీయార్థిక పునరుద్ధరణకై సహకారోద్యమాన్ని పెంపొందిస్తున్నందుకు మద్రాసు ప్రభుత్వాన్ని అభినందిస్తూ, ఈ కార్యక్రమాలన్నిటిలోనూ ప్రభుత్వం అనధికార సహకారోద్యమనాయకులను సంప్రతించాలని కోరుతూ సమావేశం ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది.

సహకారోద్యమాభివృద్ధికై, వివిధ సంఘాల కార్యక్రమాల సమీకరణకూ ప్రభుత్వం ఒక కమిటీని నిర్మించి సమగ్రమైన ఒక ప్రణాళికను తయారు చెయ్యాలని మరొక తీర్మానంలో సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. మద్రాసు ప్రభుత్వం ఇటీవల అనుసరిస్తున్న పంథా సహకారోద్యమ ఆదర్శాలకు అనుకూలంగా లేదని సూచిస్తూ, సహకారోద్యమంలో ప్రభుత్వాధికారులు పాల్గొనరాదని ప్రభుత్వాన్ని ఈతీర్మానం కోరింది.

ఈతీర్మానం తీవ్రచర్చ జరిగిన తర్వాత ఆమోదించబడింది.

ప్రస్తుత సహకార సంఘాలను రద్దుచేసి ప్రభుత్వం సహకారవాణిజ్య సంఘాలను, సహకారసంఘ సమాఖ్యలను స్థాపించినందువల్ల సహకారోద్యమానికి హానికలుగుతున్నదని ఒక తీర్మానం చేశారు. కమిటీ నిర్ణయాలు తెలిసేవరకూ కొత్త సంఘాలను సృష్టించక, ఆకర్తవ్యాలన్నిటినీ ప్రస్తుత సంఘాలకే ఒప్పగించాలని ప్రభుత్వాన్ని సమావేశం కోరింది.

సమావేశం ఇంతటితో నేడు సమాప్తి చెందింది. తిరిగి రేపు ఉదయం 9 గం॥ జరుగుతుంది.

సహకారోద్యోగుల ఇబ్బందులు

నిడదవోలు, జనవరి 1: "గౌరవోద్యోగులకున్నూ, వేతనోద్యోగులకున్నూ, భేదం లేదు. ఏ ఉద్యోగికైననూ సేవయే ప్రధానం క్రింది ఉద్యోగులపై పై ఉద్యోగులు చలాయించే నియంత్రత్వం నశించాలి. ప్రస్తుతం ఆమలులో వున్న సహకార సంఘాలు పరాయైనవి కావు. సహకారోద్యోగులకు జీవన భృతి అయినా ఇవ్వడం ధర్మం. ఈ ఉద్యోగులకూ కూడా సంఘాల నిర్వహణంలో భాగం వుండాలి. అప్పుడే సహకారోద్యమ ఉద్దేశం సఫలం అవుతుంది." అని శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు డిసెంబరు 29 న ఇక్కడ జరిగిన పశ్చిమ గోదావరిజిల్లా అనధికార సహకారోద్యోగుల వాతంత్ర్య వార్షికోత్సవానికి అధ్యక్షత వహించిన సందర్భములో ఉపన్యసించారు. టి. యస్. కుటుంబశాస్త్రిగారు సహకార పతాక ప్రతిష్ఠించారు. ఖండవల్లి కృష్ణారావుగారు ప్రారంభోపన్యాసంలో సహకారోద్యమాలకు గురించి, ఉద్యోగుల ఇబ్బందులను గురించి, వారి కనీస కోర్కెలను గురించి వివరించారు. తల్లాప్రగడ ప్రకాశరాయుడు, కె. యస్. సారంగపాణినాయకర్ గార్లు సహకారోద్యోగుల విధులను గురించి ఉపన్యసించారు.

జిల్లా సహకారోద్యోగులను రాష్ట్ర ఉద్యోగులకు తీసుకోవాలనీ, ఉద్యోగుల శిక్షణపై ఆప్పీలుచేసుకొనే అవకాశం ఉండాలనీ, జీతాలు హెచ్చించాలనీ, భీమవరం ఏరియాలోని సహకార సంఘాలను పశ్చిమ జిల్లాకు కలపాలనీ తీర్మానాలు చేశారు.

కేంద్రసంఘ సమావేశం

చెన్నరాష్ట్ర సహకారోద్యోగుల కేంద్రసంఘ సమావేశం డిసెంబరు 28 న ఖండవల్లి కృష్ణారావుగారి అధ్యక్షతన జరిగింది. నవంబరు 18-న పారిశ్రామిక మంత్రి గిరిగారికి తాము సమర్పించిన మెమొరాండమును ప్రభుత్వం వెంటనే ఆలోచించాలనీ, ఈలోగా సహకారోద్యోగులందరికీ 2 నెలల జీతం తాత్కాలిక సహాయంగా ఇవ్వాలనీ, ఉత్పత్తి వినియోగదారుల సహకార సంఘములలో ఈ ఉద్యోగస్తులనే నియమించాలనీ తీర్మానాలుచేశారు. (స్వ. వి.)

ఆంధ్రరాష్ట్ర రాజకీయ మహాసభ

చిత్తూరు, జనవరి 3: ఆంధ్రరాష్ట్ర రాజకీయ మహాసభను కుప్పంలో జరుపవలెనని రాష్ట్ర కాంగ్రెస్ సంకోచపడుతూ చిత్తూరు జిల్లా కాంగ్రెస్ కార్యవర్గం వారు నేడిక్కడ సమావేశమైనప్పుడు ఒక తీర్మానం చేశారు. (స్వ. వి.)

మదరాసు రేడియో

జనవరి 7 మంగళవారము

(వి. యు. యం. 211 మీ) ఉ॥ 7-30 వార్తలు 8-0 ఆంగ్లమున వార్తలు. 8-15 టాకీ 8 వార్తలు. 8-30 పి. ఆర్ లక్ష్మీపతి నాయుడు (క్లారినెట్) మ॥ 1-0 మహిళామండలి 1-30 ఆంగ్లమున వార్తలు. 1-40 వార్తలు. 2-15 హైస్కూళ్లకై ఆంగ్లమున ప్రసారం. 2-45 వార్తలు. సా॥ 4-0 ఎలిమెంటరీ స్కూలుపిల్లలకై తెలుగులో ప్రసారం. 5-30 యస్. పి. గంగాధరన్ 6-0 ఆంగ్లమున వార్తలు. 6-20 హిందూస్థానీ ప్రేమలత 7-15 వార్తలు. రా॥ 7-45 తిరుచినాపల్లిలోనూ 9-0 ఆంగ్లమున వార్తలు. 9-45 పారుపల్లి రామకృష్ణయ్య పంతులు.

మదరాసు 2. ఉ॥ 7-10; మ॥ 2-5; సా॥ 7-15 తెలుగులో వార్తలు. సా॥ 6-30 గ్రామీణులకై తెలుగులో ప్రసారం. సా॥ 7-30 గుణపాఠములు రాష్ట్రమంతటి సమష్టి వ్యవసాయము చీఫ్ పార్లమెంటరీ సెక్రెటరీ శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి ప్రసంగం.

తిరుచినాపల్లి

సా॥ 5-0 యం. యస్. నల్లప్ప 7-16 తమిళశాటికర॥ 7-45 టి. లక్ష్మీనారాయణ భాగవతర్ రా॥ 9-45 మద్దాల సులోచన.

పార్థసారథిగుడి

హరిజన ప్రవేశానికి ధర్మకర్తల విలంబన

చెన్నపురి, జనవరి 5: తిరువల్లిక్కేణి పార్థసారథిస్వామి దేవాలయంలో హరిజనులను ప్రవేశపెట్టవలసినదని అనేకమంది మహాజర్లు పంపగా, దేవాలయ ధర్మకర్తలు నిన్న సమావేశమై, ప్రస్తుతానికి హరిజనులను ప్రవేశపెట్టడానికి తమకు అధికారం లేదని తోసివేశారు.

హరిజనుల ప్రవేశంకంటె ప్రజాభిప్రాయం తెలుసుకోవడం అవసరమని చెపుతూ, ఈ సమావేశంలో జరగబోయే రాష్ట్రీయ హిందూసమావేశంలో ఈ విషయం చర్చించబడుతుందని ధర్మకర్తలు సమాధానమిచ్చారు.

రైల్వేకార్మికుల పరిస్థితుల పరిశీలన

చెన్నపురి, జనవరి 4: రైల్వే ఎడ్యూకేటర్ జస్టిస్ రాజాధ్యక్షతగారు యం. ఎస్. యం. రైల్వేకార్మికుల స్థితిగతుల పరిశీలన నేడు రైల్వే ఆఫీసులో ప్రారంభించారు. వీరికి శ్రీ పి. వి. చంద్రారెడ్డి, ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్‌లు సహాయం చేస్తున్నారు.

అఖిలభారతరైల్వే మెన్స్ ఫెడరేషన్ తరపున ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీయం. కృష్ణణ్ సుందరం, యం. యస్. యం. రైల్వే లేబర్ యూనియన్ తరపున యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. యల్. నరసింహం గార్లు తమ వాఙ్మూలాలు నిచ్చారు.

తిరిగి పరిశీలన జనవరి 6 వ తేదీ ఉదయం 10 గంటలకు జరుగుతుంది.

గ్రామోద్యోగులకు కూడా బోనస్ ఇవ్వాలి

కరూరు, జనవరి 1: ప్రభుత్వం ఎన్. జి. ఓలకు ఇచ్చిన స్లో గ్రామోద్యోగులకు కూడా బోనస్ ఇవ్వాలనీ, గ్రామోద్యోగులకు జరిమానాలు విధించే అధికారం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుకు మాత్రమే వుండాలనీ, నెల్లూరుజిల్లా గ్రామోద్యోగుల సంఘంవారు ఈమధ్య ఇక్కడ సమావేశమైనప్పుడు తీర్మానాలు చేశారు. కొత్త పంచవర్షప్రణాళికకు ఎం. వి. సుబ్రహ్మణ్యంగారిని అధ్యక్షులుగా, జి. సింహాద్రిరావుగారిని కార్యదర్శిగా యెన్నుకొన్నారు.

కవిత్వగాన ఆనందము

ఎలుగెత్తు గాలి ఉపన్యాసాలే కాని; నాకాకుంఠంబు గానము చేయింతు నాగ్రంథ లయిస్తుడు. (పంగనామము రామచంద్రరావు, బ్రాడీపేట, గుంటూరు.)



బాగా అలంకరించబడిన కురులకు

అన్ని అంగళ్లలో

సూక్ష్మమైన సువాసనగల వాన్ లైన్ బ్లూసీల్ పోమేడ్ వెంట్రుకలను దృఢపరచి, ఆరోగ్యముతో తళతళ మెరయునట్లు చేయును. ప్రతిదినము రాసుకొనువాడును.

రు 1,000 బహుమతి

నిలిచిన బహిష్టు

దిగులపడవద్దు. మెన్సో లైన్ మాత్రలవల్ల నిలిచిపోయినబహిష్టు ఒక్కరోజులో తిరిగి మొదలు పెట్టును. ఖరీదు రు. 5-8-0. వెంటనే పనిచేయుటకు మెన్సో లైన్ పెషరీలు రు. 12-4-0.

సంతానసిద్ధి గ్రహణి

'రంపా' సహజసిద్ధంగా సంతానమును 5 సం॥ల వరకు ఆపును. ఖరీదు రు 5-4-0. కార్యరమును రు 10-4 ఉ. నూరికి నూరుపాళ్లు గుణమిచ్చును. మెన్సో లైన్‌గాని, రంపాగాని పనిచేయలేదని నిరూపించినచో రు 1000/- బహుమతి. 3(2-32)

Kaviraj L. Singha, B. R. V. B.
(A. P.) Gowalmandi, Lahore.

పిక్చర్సులో అరుదైన ఆర్టు స్టడీసు

వివిధ రకములలో, వందలకొలది స్టాకులో వున్నవి

కాంపిల్సుకు వ్రాయుడు

Picture Novelties.
Putlighar, Amritsar.
3 (2-33)

ఇపుడు దొరకును

బోల్టులు, నట్లు

అన్ని సైజులలో

ఆరుమూలలు గలవి — గుండ్రని మొదళ్లు గలవి

వివరములకు:

PUBLIC ENGINEERING FOUNDRY,
7, MCLEOD ROAD, LAHORE (Punjab).

బ్రిటిష్ ఇండియా స్టీమ్ నేవిగేషన్ కంపెని లి॥
విశాఖపట్టణము.

నోటీసు

మెసర్సు బ్రిటిష్ ఇండియా స్టీమ్ నేవిగేషన్ కంపెని లిమిటెడ్ వారి యస్. యస్. "ఎత్మా" విశాఖపట్టణము నుండి రంగూనుకు 1947-వ సం॥ జనవరి 18, 28-వ తేదీలను బయలుదేరును.

బర్మాకు తిరిగి వెళ్లదలచుకొన్న ఎవాక్యూయి ఐడెంటిటి సర్టిఫికేట్లు కలవారు విశాఖపట్టణములోని బర్మా ఎవాక్యూయీల ట్రాన్సిట్ క్యాంపు యిన్చార్జి పాసెంజర్ ఆఫ్ ఎమిగ్రెంట్సువారి పరీక్షకు హాజరు కావలయును. వారి అధికారమును పొందనివారికి బర్మా వెళ్లుటకు టిక్కట్లుయివ్వబడవు. గనుక ప్రయాణీకులు 3 లేక 4 రోజులు ఓడ బయలుదేరకపూర్వమే వచ్చి అట్టి అధికారము పొందుట మంచిది. ప్రయాణీకులు తెల్లరకపు వెక్సినేషన్ సర్టిఫికెట్లు ఉండవలయును.

*** రుక్మా ఆయింట్ ***
(RUKMA OINT)

తామర, గజ్జి, దురద బుగ్గలు సమస్త చర్మవ్యాధులపై గ్యారంటీగా పనిచేయును.

అడ్రసు:—**రుక్మా డిపో, ఒంగోలు.** (ఎం. ఎస్. ఎం. రైల్వే)

నెల్లూరు రాష్ట్రమునకు, సోల్ డిస్ట్రిబ్యూటర్లు కావలయును.

2 వ వారము

కినిమా సెంట్రల్, మద్రాసు

4-1-47 శనివారంనుండి

గరుడగర్వభంగము (తెలుగు)

శని, ఆదివారాలు మూడు ఆటలు మ॥ 3, సా॥ 6-15, రా॥ 9-30 గంటలకు

ఇతర రోజుల్లో 2 ఆటలు సాయంత్రం 6-15, రాత్రి 9-30 గంటలకు

3 ఎండ్లకు పైబడి పిల్లలకు పూర్తిరేటు. ప్రవేశపుటాక్సు రద్దు చేసివేయబడినది.